ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 12 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 52 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రత

డీజీపీ రవి గుప్తా



• 2లో

# మతచిచ్చుకు మోదీ యత్నం

- మునుపెన్నడూ లేని విధంగా విద్వేష కుట్రలు
- అల్లర్లతో పెట్టుబడులు వెనక్కి వెళ్లే ప్రమాదం
- ప్రాజెక్టుల్లో ప్రజలను ముంచిన దుర్మార్గుడు వెంకట్రామారెడ్డి.. అతడికి బీఆర్ఎస్ టికెటా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజం
- రాజ్యాంగ మార్పు, రిజర్వేషన్ల రద్దు బీజేపీ అజెండా
- పదేళ్ల బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ఇచ్చిందేమీ లేదు :రేవంత్

**సంగారెడ్డి మే 11 (అక్షరం న్యూస్):**
హిందూ ముస్లింల మధ్య గొడవలు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఏనాడు చూడని విధంగా.. రక్తపాతం, కత్తులతో నరుక్కోవడం, మతాలు, కులాలుగా సమాజం విడిపోయేలా వైషమ్యాలను రెచ్చగొట్టేలా దుష్టశక్తులు పనిచేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బ తింటే పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయా? అని సీఎం ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు పటాన్‌చెరు, తాండూరు, కామారెడ్డిలలో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగసభలు, రోడ్‌షోలలో రేవంత్ ప్రసంగించారు.
బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయడమే ఎజెండాగా బీజేపీ పని చేస్తోందని.. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు ఈ కుట్రను అర్థం చేసుకోవాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన అన్ని లోక్‌సభ ఎన్నికలు అభివృద్ధి, ప్రజాసంక్షేమం ఎజెండాగా జరిగాయని సీఎం గుర్తు చేశారు. ఈ ఎన్నికలు మాత్రం.. భారతీయులకు హక్కులనిచ్చి, పేదల తలరాతలు మార్చిన అంబేద్కర్ రాజ్యాంగానికి ఎసరు పెట్టేలా స్వయంగా ప్రధాని మోదీ రంగంలోకి దిగిన నేపథ్యంలో జరుగుతున్నాయని చెప్పారు. పదేళ్లలో రాష్ట్రానికి బీజేపీ, బీఆర్ఎస్



మిగతా 2లో..

## 75 ఏళ్లు నిండినా..

# మోదీనే ప్రధాని



• 2లో

- రిటైర్ అవ్వాలనేది బీజేపీ రాజ్యాంగంలో లేదు
- ఆర్ఆర్ ట్యాక్స్ అంటే.. రేవంత్-రాహుల్ ట్యాక్స్
- గ్యారెంటీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- సర్జికల్ స్ట్రైక్స్‌ను సీఎం రేవంత్ ప్రశ్నిస్తున్నారు
- నా ఫేక్ వీడియోతో ఆయన తప్పు చేశారు
- పాలమూరు-రంగారెడ్డి కూడా అవినీతి ప్రాజెక్టే
- కేజ్రీవాల్‌కు సుప్రీం క్లీన్‌చీట్ ఇవ్వలే: అమిత్ షా

# కాంగ్రెస్‌కు మజ్లిస్ మద్దతు..

- కాంగ్రెస్‌కు మజ్లిస్ మద్దతు..
- హైదరాబాద్ మినహా మిగతా స్థానాల్లో కాంగ్రెస్‌కు ఓటేయాలని ఒవైసీ సంకేతం
- కరీంనగర్, సికింద్రాబాద్ సహా ఏడు నియోజకవర్గాల్లో గంపగుత్తగా హస్తానికి ఓటు వేయాలని పిలుపు



• 2లో

# అమలులోకి 144 సెక్షన్

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి : సీఈవో వికాస్‌రాజ్

**హైదరాబాద్, మే 11 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాష్ట్రంలో 144 సెక్షన్ అమలులోకి వచ్చిందని చెప్పారు. దాంతో కారణంగా నలుగురి కంటే ఎక్కువ మంది కలిసి ఉండొద్దన్నారు. 3.32కోట్ల మంది ఓటుహక్కు ఓటు వేసేలా 35,808 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం పూర్తికావడంతో తదుపరి ఏర్పాట్లపై దృష్టి పెట్టామన్నారు.
ఆదివారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు బయలుదేరి వెళ్తాయన్నారు. 13న ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభమవుతుందని.. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మినహా మిగతా ప్రాంతాల్లో 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని మూడు పోలింగ్ కేంద్రాల్లో 10,12,14 మంది ఓటర్లు ఉండగా, 13 పోలింగ్ కేంద్రాల్లో 25 మందిలోపు ఓటర్లు, 23 పోలింగ్ కేంద్రాల్లో 50లోపు ఓటర్లు ఉన్నారన్నారు. 9,900 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించామని.. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 12వేలమంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీ చేస్తున్నట్లు వివరించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ పూర్తవుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి రూ.320కోట్ల నగదు, ఉచితాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తనిఖీలకు సంబంధించి 8వేలకుపైగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల

మిగతా 2లో..




## పోలీసుల తనిఖీల్లో రూ.2 కోట్ల మద్యం పట్టివేత..



మిగతా 2లో..

**హైదరాబాద్, మే 11 (అక్షరం న్యూస్) :**
మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పోలీసుల తనిఖీలలో రూ.2 కోట్ల మద్యం పట్టుబడింది. సేంద్రీయ ఎరువులు తీసుకెళ్తున్న వాహనంలో మధ్యలో మద్యం బాటిళ్లు పెట్టి తరలిస్తుండగా బాలానగర్ చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కాగా ఈ మద్యం గోవా రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రాంతం రాజమండ్రికి తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. లారీలో 80 శాతం మేరకు

## తెలంగాణ గడ్డ నుంచే..

# మోదీ ఓటమికి నాంది

- ఆ చైతన్యాన్ని రాష్ట్ర ప్రజలు చాటిచెప్పాలి..
- ప్రధాని అబద్ధాలకోరు
- పదేళ్లలో చేసిందేమిటో చెప్పలేక.. కన్నీళ్లు
- ప్రాణాలు పోయినా రాజ్యాంగం మార్పునకు భారతీయులు అంగీకరించరు
- మార్చడానికి అది మోదీ రాసిన రాజ్యాంగమా?
- ప్రజల మీద ఏఏ (అదానీ, అంబానీ) ట్యాక్స్
- మా కుటుంబానికి తెలంగాణతో తరతరాల అనుబంధం.. నేను మీ సోదరిని
- దేశం కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి
- తాండూరు, కామారెడ్డి సభల్లో ప్రియాంక



• 2లో

## కేంద్రంలో రానున్నది ‘ఇండియా’ సర్కారే

- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్
- ఆప్ భాగస్వామిగా ఉంటుంది..
- బీజేపీకి 220-230 సీట్లు మాత్రమే



• 2లో

# మతచిచ్చుకు మోదీ యత్నం

ప్రభుత్వాలు చేసింది శూన్యమన్నారు.
పటాన్‌చెరు వరకు మెట్రోరైలు, ఐటీఐఆర్, మూసీ రివర్ డెవలప్‌మెంట్‌కు నిధులు, బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ ఇలా ఏదీ ఇవ్వకుండా గాడిద గుడ్డు మాత్రం ఇచ్చిన మోదీ తెలంగాణ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఔటర్ రింగ్‌రోడ్డు, విమానాశ్రయం, ఐఐటీ, చివరకు పటాన్‌చెరు బస్‌టెర్మినల్‌ను సైతం కాంగ్రెస్ ప్రభుత్వాలే నిర్మించాయన్నారు. స్వర్గీయ ఇందిరమ్మ చలవతోనే మెదక్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందిందని.. బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్ సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవేనని వివరించారు.

ఈ ఎన్నికలు ప్రధాని మోదీ పరివార్, కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ పరివార్ మధ్య జరుగుతున్న యుద్ధమని సీఎం అభివర్ణించారు. మోదీ పరివార్ అంటే ఈడీ, ఐటీ, సీబీఐ, ఢిల్లీ పోలీసులు, అదానీ, అంబానీలని.. రాహుల్‌గాంధీ పరివార్ అంటే దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరమ్మ, రాజీవ్‌గాంధీ, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ, ప్రియాంక గాంధీ, కోట్లాది కాంగ్రెస్ కార్యకర్తలన్నారు. ఈ ఎన్నికల్లో మోదీ పరివార్‌ను ఓడించి రాహుల్ పరివార్‌ను గెలిపించాలని సీఎం కోరారు.

ప్రజలను ముంచిన దుర్మార్గుడు వెంకట్రామారెడ్డి

బీఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి.. ప్రాజెక్టుల పేరుతో అనేక గ్రామాల ప్రజలను ముంచిన దుర్మార్గుడని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. నిర్వాసితులను పోలీసులతో తన్నించి నేడు ఓట్లు అడుగుతున్నాడని విమర్శించారు. 'వేల కోట్లు అడ్డంగా సంపాదించి ఇప్పటికే ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వెంకట్రామారెడ్డికి ఎంపీ పదవి అవసరమా? కేసీఆర్ పెగ్గు మత్తులో ఉండగా ఎంపీ టికెట్ ఇచ్చాడేమో? కేసీఆర్, హరీశ్‌రావులకు వందల కోట్లు ఇచ్చి మెదక్ ఎంపీ టికెట్ తెచ్చుకున్న వెంకట్రామారెడ్డి ప్రయత్నాలు ప్రజలు సాగనివ్వరు. అతడి సొమ్ము ప్రజలదే. పంచితే తీసుకుని, తూరుపు తిరగమని నడ్డిమీద వాతలు పెట్టి పంపండి' అని ప్రజలకు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# 75 ఏళ్లు నిండినా.. మోదీనే ప్రధాని

**మహబూబ్‌నగర్, మే 11 (అక్షరం న్యూస్):**
"మోదీకి 75 ఏళ్ల వయసు దాటాక ప్రధాని ఎవరని ప్రశ్నిస్తున్నారు. 75 ఏళ్లు దాటినా మోదీనే ప్రధానిగా ఉంటారు. 75 ఏళ్ల వయసు దాటిన తర్వాత రాజకీయాల నుంచి రిటైర్ అవ్వాలని బీజేపీ రాజ్యాంగంలో ఎక్కడా లేదు" అని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేశారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మోదీ రిటైర్ అవుతారా? అంటూ చేసిన వ్యాఖ్యలపై అమిత్‌షా ఈ మేరకు స్పందించారు. మోదీ రిటైర్ అవుతారంటూ ఇండీ కూటమి సంతోషించాల్సిన అవసరమే లేదన్నారు. "మోదీ మూడో టర్మ్ కూడా పూర్తిస్థాయిలో సేవలందిస్తారు. ఆయనతోనే దేశం సుభిక్షంగా ఉంటుంది. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి పథంలో నిలపాలనేది మోదీ లక్ష్యం. కానీ, దేశాన్ని ముక్కలు చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది" అని వ్యాఖ్యానించారు. శనివారం వికారాబాద్, వనపర్తి జిల్లా కేంద్రాల్లో జరిగిన బీజేపీ జనసభల్లో, హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అమిత్‌షా మాట్లాడారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కుటిలనీతికి పాల్పడుతోందని మండిపడ్డారు. "రిజర్వేషన్లను తొలగిస్తామని నేను పేర్కొన్నట్లు వీడియోను ఎడిట్ చేశారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డి తప్పుచేశారు. శ్రీరామనవమి రోజు భద్రాచలంలో పట్టువస్త్రాలను సమర్పించే సంప్రదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆపేసింది. కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్, ఇండీ కూటమి నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దేశ సమగ్రతను దెబ్బతీసేలా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అమెరికా, ఇజ్రాయెల్ తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ చేసిన మూడో దేశం భారత్ మాత్రమే. అయితే.. భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్స్‌ను మనవాళ్లే(రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి) ప్రశ్నిస్తున్నారు. దేశంలోకి చొరబడేందుకు యత్నిస్తే ఊరుకునేదిలేదు. శత్రువు భూభాగంలోకి చొచ్చుకువెళ్లి మరీ.. దాడులు చేస్తాం" అని స్పష్టం చేశారు.పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలుంటే భయపడాలా? అని ప్రశ్నించారు. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) అమలు, 370వ అధికరణ రద్దు, సర్జికల్ స్ట్రైక్స్‌ను ఇండీ కూటమి నేతలు ప్రశ్నిస్తున్నారని, రోహింగ్యాలను ఆహ్వానిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఇక్కడ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా అడ్డుపడుతోందని దుయ్యబట్టారు.

రేవంత్-రాహుల్ ట్యాక్స్

"సోనియాగాంధీ జన్మదినం రోజున రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అయితే.. సోనియా ఎన్నో పుట్టినరోజున ఆ హామీని నెరవేరుస్తారు? రైతులకు రూ 15వేల రైతు భరోసా, క్వింటా ధాన్యానికి రూ 500 బోనస్, మహిళలకు రూ.2,500 హామీలను ఎప్పుడు అమలు చేస్తారు?" అని రేవంత్‌ను అమిత్‌షా ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. హైకమాండ్‌కు ఇచ్చిన హామీ మేరకు దేశవ్యాప్తంగా ఎన్నికల కోసం తెలంగాణ నుంచి వసూలు చేసి, పంపిస్తున్నారని విరుచుకుపడ్డారు. రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ ఒక్కటై.. రాష్ట్ర ప్రజలపై ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోదీ కూడా ఆర్ఆర్ ట్యాక్స్‌పై విమర్శలు చేసిన విషయం తెలిసిందే..! అయితే.. ఆర్ఆర్ అంటే ఏమిటో ఆయన వివరించలేదు. అమిత్‌షా మాత్రం ఆర్ఆర్ అంటే రేవంత్-రాహుల్ ట్యాక్స్ అని స్పష్టం చేశారు. తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎంలాగా మార్చుకుందని విమర్శించారు. కాళేశ్వరం మాదిరిగానే పాలమూరు-రంగారెడ్డి అవినీతి ప్రాజెక్టుగా మారిందన్నారు. రాష్ట్రంలో ముస్లింలకు అమలవుతున్న 4% రిజర్వేషన్లను రద్దుచేసే ధైర్యం ఉందా? అని సీఎంకు సవాల్ విసిరారు. రాష్ట్రంలో తమకు 10 కంటే ఎక్కువ సీట్లు వస్తే.. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్న ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రభుత్వాన్ని నడిపేది మజ్లిస్సేనని అన్నారు. "తెలంగాణ ఆవిర్భవించినప్పుడు మిగులు బడ్జెట్‌లో ఉంది. ఈ పదేళ్లలో రూ.లక్షల కోట్ల మేర అప్పు చేశారు. ఆ నిధులన్నీ ఎక్కడికెళ్లాయి? ఏం చేశారు?" అని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిచేస్తోందని ఆరోపించారు. కాగా, అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వలేదని, మధ్యంతర బెయిల్ మాత్రమే ఇచ్చిందని అమిత్‌షా గుర్తుచేశారు. దీనిని కేజ్రీవాల్ మరోవిధంగా అనుకుంటే అది ఆయన అమాయకత్వమే అవుతుందన్నారు.

3 దశల్లోనే బీజేపీకి 190 సీట్లు

మూడు దశల ఎన్నికల్లో బీజేపీకి 190 సీట్లను ప్రజలు కట్టబెట్టారని, తెలంగాణలో పది కంటే ఎక్కువ సీట్లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అమిత్‌షా అభిప్రాయపడ్డారు. ఎన్డీయే 400సీట్లను గెలుచుకోవడం ఖాయమన్నారు. రూ.12లక్షల కోట్ల అవినీతి చేసిన పార్టీ కాంగ్రెస్ అని.. మోదీ 23 ఏళ్లలో 25 పైసల అవినీతి కూడా చేయలేదన్నారు.

పదేళ్లలో రాష్ట్రానికి భారీగా నిధులిచ్చాం

రాష్ట్ర ఆవిర్భావ సమయంలో మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ.. ఈ పదేళ్లలో ఆర్థికంగా వెనుకబాటుకు గురైందని, అయితే.. కేంద్రం భారీగా నిధులిచ్చిందని అమిత్‌షా వెల్లడించారు. గ్రాంట్-ఇన్-ఎయిడ్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్లు అందితే.. తెలంగాణకు రూ.63 వేల కోట్లిచ్చామన్నారు. ఈ పదేళ్లలో రూ.1.62 లక్షల కోట్లను జాతీయ రహదారుల నిర్మాణాలకు, రూ.32వేల కోట్లను రైల్వే ప్రాజెక్టులకు, రూ7వేల కోట్లను విమానాశ్రయాలకు కేటాయించామని గుర్తుచేశారు. రూ.900 కోట్లతో గిరిజన వర్సిటీ, పసుపు బోర్డును కేటాయించామన్నారు. రూ.6,500 కోట్లతో రామగుండంలో ఫర్టిలైజర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభిమచామని చెప్పారు. ఎఫ్ఆర్‌బీఎంని మించి తెలంగాణకు రూ.9వేలకోట్లు రుణం ఇచ్చినందుకు మోదీకి రేవంత్ ధన్యవాదాలు చెప్పాలన్నారు. ఈ నిధులు రాంటే.. ఉద్యోగులకు జీతాలూ చెల్లించలేకపోయేవారన్నారు. తాము పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను 11 నుంచి 5వ స్థానానికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ పదేళ్లుగా ఉందని, రిజర్వేషన్లను తొలగించాలనుకుంటే ఎప్పుడో చేసేవారిమని వ్యాఖ్యానించారు. తమకు అలాంటి ఉద్దేశమే లేదన్నారు.

## తెలంగాణ గడ్డ నుంచే..

# మోదీ ఓటమికి నాంది

కామారెడ్డి, మే 11 (అక్షరం న్యూస్):
దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ఓటమి తెలంగాణ నుంచే ప్రారంభం కావాలని... కాంగ్రెసకు ఓటువేసి ఇండియా కూటమిని గెలిపించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ పిలుపునిచ్చారు. ఇప్పుడిప్పుడే దేశంలో మార్పు వస్తోందని, బీజేపీ ప్రభుత్వం వద్దని, మోదీ పాలనను అంతమొందించాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. పదేళ్ల మోదీ పాలనలో దేశంలోని ఏ ఒక్క వర్గానికి ఎలాంటి మేలు జరగలేదని, కార్పొరేట్ కంపెనీల అధిపతులకు మాత్రమే లబ్ధి జరిగిందని.. పేదలు ఆర్థికంగా మరింత నష్టపోయారని తెలిపారు. 'దేశ పేద ప్రజల సంపదను ప్రధాని మోదీ తన మిత్రులకు దోచిపెట్టాడు. రైల్వేలు, పోర్టులు, విమాన, విద్యుత్ కాంట్రాక్టులను అదానీ, అంబానీలకు కట్టబెట్టారు. పెట్టుబడిదారులకు రూ.16లక్షల కోట్ల రుణమాఫీ చేశారు. కానీ పేదలకు, రైతులకు ఒక్కరూపాయి కూడా మాఫీ చేయలేదు.

దేశంలోని ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో విద్వేషాలు సృష్టించడమే లక్ష్యంగా పనిచేశారే తప్ప దేశాభివృద్ధికి పాటు పడలేదు' అని ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ తాండూరులో నిర్వహించిన జనజాతరసభలో, కామారెడ్డిలో జరిపిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లలో ప్రియాంక ప్రసంగించారు. తెలంగాణ ప్రజలు శ్రమించి.. ఈ ప్రాంతాన్ని సుభిక్షంగా మార్చుకున్నారని, బీజేపీ పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రియాంక సూచించారు. ఈ ప్రాంతం చైతన్యవంతమైన ప్రాంతమని, విద్వేషం వద్దు.. స్వచ్ఛమైన పాలన కావాలంటూ ఇక్కడి నుంచి సందేశం ఇవ్వాలని కోరారు. అవినీతిని అంతమొందిస్తాం, నల్లధనం వెనక్కు తీసుకొస్తామన్న నినాదాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఎలక్టోరల్ బాండ్స్ వంటి అవినీతి స్కీములను తీసుకువచ్చిందని ప్రియాంక నిప్పులు చెరిగారు. దేశంలో ఎక్కడ మహిళలపై అత్యాచారాలు జరిగినా.. బాధితుల పక్షాన బీజేపీ నిలబడలేదని, అత్యాచారం చేసిన వారి పక్షానే ఆ పార్టీ నిలబడిందన్నారు. 'దేశంలో అత్యున్నతమైన పదవి ప్రధాని పదవి. ఆ పదవిలో పదేళ్లుగా ఉన్న వ్యక్తి.. ప్రజలకు ఏం చేశారో చెప్పే ధైర్యం చేయట్లేదు. వేదికలపైన కన్నీళ్లు పెట్టుకుంటారు. పచ్చి అబద్ధాలు చెబుతుంటారు. ఈ ప్రధాని దుర్బలుడు.. అబద్ధాల కోరు.

ప్రజల కోసం ఏమీ చేయలేదు కాబట్టే అబద్ధాలు మాట్లాడుతుంటారు' అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోపైనా పొద్దస్తమానం అబద్ధాలే చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ పత్రం.. ప్రజల సంపదను వారి జేబుల్లోకి చేర్చే పత్రం అని వివరించారు. పదేళ్ల పాలనలో ప్రజల కోసం మోదీ చేసిందేమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రారంభించిన స్కీమ్‌లనే పేర్లు మార్చుకుని మోదీ ఫొటోలు పెట్టుకుని కొత్త పథకాలుగా ప్రజలముందు పెట్టారని ప్రియాంక ఆరోపించారు. ఈ పదేళ్లలో బీజేపీ ప్రభుత్వం ధనవంతుల కోసమే పని చేసిందని, పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, మధ్యతరగతి జీవుల కోసం ఏమీ చేయలేదన్నారు. పంటకు నష్టం వాటిల్లి.. కూతురు పెళ్లి, పిల్లల చదువులు వంటి ఖర్చులతో రైతులపై రుణభారం పెరుగుతున్నా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయమూ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద నోట్ల రద్దుతో చిన్నవ్యాపారుల నడ్డి విరిగి పోయిందన్నారు. రైతులు, కార్మికులు, స్టార్టప్ కంపెనీలు, ఐటీ రంగం ఆదాయాలు తగ్గిపోయాయని చెప్పారు.

సామాన్యులపై ఏఏ ట్యాక్స్
గడిచిన మూడేళ్లుగా సామాన్య ప్రజలకు వెచ్చించే బడ్జెట్ రూ.9 లక్షల కోట్ల మేర తగ్గిందని, అదే సమయంలో ధనవంతులపై పన్నుల భారం పెరగకపోగా.. వారికి ఉన్న రుణాలను మోదీ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. దేశంలోని సామాన్య ప్రజలు ఏఏ ట్యాక్స్‌ను భరిస్తున్నారని, ఏఏ అంటే అంబానీ, అదానీ అని.. వారిపై వేయాల్సిన ట్యాక్స్‌లను సామాన్య ప్రజలు భరిస్తున్నారని ప్రియాంక చెప్పారు. మీడియా కూడా వారి చేతిలోనే ఉండడంతో వాస్తవాలు ప్రజలకు తెలిసే అవకాశం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఈ పదేళ్లలో ఏం చేశామన్నది చెప్పి ఓటు అడిగే ధైర్యం ప్రధాని మోదీ, ఆయన మంత్రి వర్గానికి లేకుండా పోయిందన్నారు.
ఇది ప్రజల రాజ్యాంగం
'భారత రాజ్యాంగం.. ప్రజలు రాసుకున్న రాజ్యాంగం. మార్చడానికి ఇది మోదీ రాసిన రాజ్యాంగం కాదు. మన ముందు తరాల సంఘర్షణ నుంచి వచ్చిన రాజ్యాంగం ఇది. దాని ద్వారానే దేశ ప్రజలకు అధికారం, రక్షణ లభించాయి. అలాంటి రాజ్యాంగాన్ని మార్చడం కోసం దేశం అంతా తిరుగుతూ 400 సీట్లు ఇవ్వాలని మోదీ అడుగుతున్నారు. ఈ రాజ్యాంగం దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు చెందినది. ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధపడతారు కానీ.. రాజ్యాంగాన్ని మారుస్తామంటే భారతీయులు అంగీకరించరు' అని ప్రియాంకా గాంధీ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎన్నో గ్యారెంటీ హామీలను ప్రకటించిందని, మహిళల ఖాతాలో ఏటా లక్ష రూపాయలు వేస్తామని, రైతుల పంట ఉత్పత్తులకు మద్దతు ధర ఇస్తామని, జీఎస్టీని తొలగిస్తామని ప్రియాంక చెప్పారు.
తెలంగాణ ప్రజలతో నాది సోదరి బంధం
ఇందిరమ్మను తెలంగాణ ప్రజలు ఎంతగానో ప్రేమించారని, ప్రతిగా ఆమె కూడా తెలంగాణ ప్రజలకు ప్రేమను పంచారని ప్రియాంక గుర్తు చేశారు. తన తల్లి సోనియాగాంధీని ఈ రాష్ట్ర ప్రజలు తల్లిగా భావిస్తూ సోనియమ్మ అని పిలుస్తున్నారని, తాను కూడా రాష్ట్ర ప్రజలకు సోదరిణి అని చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారానికి వచ్చిన తాము.. అధికారంలోకి వస్తే ఏం చేస్తామో హామీలు ఇచ్చామని, నేడు వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు వినడం, వారి కోసం పని చేయడమన్నది కాంగ్రెస్ పార్టీ విధానమన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నారని, తెలంగాణలో గ్యాస్ సిలిండర్ రూ.500కు వస్తుం టే.. యూపీలో 1200 వెచ్చించాల్సి వస్తుందన్నారు.

మతం పేరుతో చిచ్చు
బీజేపీ వాళ్లు మతం గురించి మాట్లాడుతూ ప్రజల మధ్య విభజన తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని ప్రియాంక దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ.. హిందూ మత విరోధి అని, మొత్తం సంపద తీసుకుని వేరే వాళ్లకు ఇస్తుందనీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింసలే కాంగ్రెస్ పార్టీ విధానమని, మతం పేరుతో అన్నదమ్ముల మధ్య విభేధాలు సృష్టిచడం, మనుషులను విడదీసి అధికారం దక్కించుకోవాలనుకోవడం, రాజ్యాంగాన్నే మార్చాలనుకోవడం పాప కార్యాలని ప్రియాంక పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యం కలిగిన వారని, వారు సత్యాన్ని చాటి చెప్పాలని కోరారు. 'కేంద్ర ప్రభుత్వాన్ని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని అడిగారు. వచ్చిందా? ఐఐఎం, కేంద్రీయ విద్యాలయం, నవోదయ స్కూళ్లు, మెడికల్ కాలేజీలను అడిగారు. వాటిలో ఒక్కటైనా వచ్చిందా?' అంటూ ప్రజలను ప్రశ్నించారు.

# కాంగ్రెస్‌కు మజ్లిస్ మద్దతు..

**హైదరాబాద్, మే 11 (అక్షరం న్యూస్):**
హైదరాబాద్ మినహా మిగతా లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలని మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆ పార్టీ శ్రేణులకు సష్టమైన సంకేతమిచ్చారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు కూడా ధ్రువీకరించారు. ప్రచారం గడువు ముగియడానికి ముందు.. శనివారం మధ్యాహ్నం ఖిల్వత్ మైదానం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఒవైసీ ప్రసంగించారు. 'హైదరాబాద్‌లో పతంగ్ (మజ్లిస్ గుర్తు) ఎగరాలి. తెలంగాణలో బీజేపీ ఖతం కావాల'ని కార్యకర్తలకు సూచించారు. దీనికోసం హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని ఇతర లోక్‌సభ స్థానాల్లో బీజేపీయేతర జాతీయ పార్టీకి ఓటేయాలని పిలుపునిచ్చారు.

అంటే అక్కడ కాంగ్రెసను గెలిపించాలని స్పష్టంగా సూచించారు. పలు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల పేరు చెప్పకపోయినా అందరికీ అర్థమయ్యేట్టు వారి రూపురేఖలను సూచిస్తూ వారికే ఓటేయాలని సూచించారు. 'ఈ లోక్‌సభ ఎన్నికలు 'మామూ' (బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి) కోసం కాదు. మోదీని గద్దె దింపడానికి! మీకు అర్థం కాకపోతే మళ్లీ చెబుతున్నా.. సికింద్రాబాద్‌లో లావుగా ఉండే అభ్యర్థిని గెలిపించండి. నిజామాబాద్‌లో తెల్లజుత్తు ఎక్కువగా ఉండే అభ్యర్థికి విజయం చేకూర్చండి. చేవెళ్లలో సన్నగా ఉండే అభ్యర్థిని గెలిపించండి' అని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ముఖ్యంగా మహబూబ్‌నగర్, చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్‌లో తాము తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో బోగస్ ఓట్లు ఉన్నాయని ప్రచారం చేసిన బీజేపీ.. ఒక్క బోగస్ ఓటును తేల్చలేకపోయిందన్నారు. చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ తన పేరుతో ఓట్లు దండుకుంటున్న బీజేపీ-మోదీపై రాముడు సైతం కోపంతో ఉన్నాడన్నారు.

# అమలులోకి 144 సెక్షన్

సామగ్రి, ఎన్నికల సంబంధించి బల్క్ ఎస్ఎంఎస్‌లను ప్రదర్శించడం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.

సీ విజిల్, టోల్‌ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకున్నామని వివరించారు. 1.90లక్షల మంది సిబ్బంది పోలింగ్ విధుల్లో పాల్గొంటారని.. 161 కంపెనీల కేంద్ర సాయుధ దళాలు, పారా మిలిటరీ బలగాలతో మొత్తం 70వేల మంది సిబ్బందిని ఎన్నికల విధులకు కేటాయించినట్లు తెలిపారు. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు బ్యాలెట్ యూనిట్లలో ప్రదర్శించబడే అభ్యర్థుల క్రమాన్ని తనిఖీ చేయాలని, సరైన వారిని ఎంపిక చేసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోలింగ్ స్టేషన్ వివరాలను తెలుసుకునేందుకు 1950లో ఎస్ఎంఎస్ సేవలను ప్రారంభించినట్లు చెప్పారు.

పోలింగ్ కేంద్రాలలో అన్నికి మౌలిక వసతులను అందుబాటులో ఉంచామన్నారు. ఇప్పటి వరకు 20వేల మంది ఓటర్లు హోం ఓటింగ్ వేశారన్నారు. 1.88లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని చెప్పారు. ప్రచార సమయం ముగిసిన తర్వాత నియోజకవర్గాల్లో ఇతరులు ఉండకూడదన్నారు. రేపు, ఎల్లుండి దినపత్రికల్లో ప్రకటలు ఇవ్వాలంటే అనుమతి తీసుకోవాలన్నారు. మే 13న అన్ని కంపెనీలు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, లేకపోతే ఆయా సంస్థలపై చర్యలుంటాయని హెచ్చరించారు. జూన్ 1న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం కొనసాగుతుందని వివరించారు.

## ఎన్నికల కోసం కట్టుదిట్టమైన భద్రతా -డీజీపీ రవి గుప్తా

**హైదరాబాద్, మే 11 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం కట్టదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని తెలంగాణ డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేశామని చెప్పారు. ఇవాళ (శనివారం) డీజీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీజీపీ రవిగుప్తా మీడియాతో మాట్లాడుతూ%ొ% ఎన్నికల్లో భద్రత విధుల నిమిత్తం 73,414 సివిల్ పోలీసులు, 500 తెలంగాణ స్పెషల్ పోలీస్ బలగాలు, 164 కంపెనీల సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, తమిళనాడుకు చెందిన మూడు స్పెషల్ ఆర్మ్ ఫోర్స్, 7000 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన హోంగార్డులు ఎన్నికల భద్రత విధుల్లో ఉంటారని వెల్లడించారు.
మద్యం అక్రమ రవాణాను నిరోధించడానికి ప్రత్యేకంగా మొబైల్ టీమ్?లను ఏర్పాటు చేశామని వివరించారు. మార్చి 16న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక జరిపిన తనిఖీల్లో రూ. 184 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్ పట్టుబడ్డాయన్నారు.
ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు వీలుగా 34,526 మందిని బైండోవర్ చేశామని అన్నారు. పోలింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల పర్యవేక్షణ కొరకు డీజీపీ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. చివరి ఈవీఎం స్ట్రాంగ్ రూముకు చేరేంతవరకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని డీజీపీ రవిగుప్తా పేర్కొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో రూ.2 కోట్ల

# మద్యం పట్టివేత..

మందు కాటన్‌లు నింపి పోలీసులు గుర్తించకుండా మిగతా భాగంలో వర్మి కంపోస్ట్ నింపారు. లారీలో రాయల్ క్వీన్ 1200 కాటన్‌లు, రాయల్ బ్లూ 800 కాటాలు ఉన్నాయని పోలీసు అధికారులు తెలిపారు.
కాటన్‌లో 48 సీసాల ఉన్నాయని మహబూబ్‌నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు మీడియాకు వివరాలు వెల్లడించారు. పట్టుబడ్డ మద్యం మొత్తం రూ.2,07,36,000 విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మిగిలిన వివరాలను త్వరలో వెల్లడిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.
వేర్వేరు ప్రాంతాల్లో..
ఎన్నికల సమీపిస్తున్న సమయంలో మద్యం రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈక్రమంలో సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రూ. 10 లక్షల రూపాయల విలువైన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. కోదాడకు చెందిన ఒక వైన్‌షాప్ నుంచి మినీ వ్యాన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్న 119 కాటన్ల మద్యాన్ని పక్కా సమాచారం మేరకు పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

అలాగే వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండా చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా కారులో తరలిస్తున్న నాలుగు లక్షల రూపాయలను పోలీసులు సీజ్ చేశారు. వరంగల్ జిల్లాలో ఎన్నికల కోడ్ దృష్ట్యా మద్యం దుకాణాలను ఆబ్కారీ అధికారులు సీజ్ చేశారు. నిబంధనల మేరకు వైన్‌షాపులు మూసివేసినట్లు తెలిపారు. వర్ధన్నపేటలో ఓ మద్యం దుకాణం సీజ్ చేసే క్రమంలో అధికారులు, మద్యంప్రియులకు మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది.

## కేంద్రంలో రానున్నది

# 'ఇండియా' సర్కారే

న్యూఢిల్లీ, మే 11 (అక్షరం న్యూస్):
కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమేనని, దాంట్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) భాగస్వామిగా ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చెప్పారు. సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన నేపథ్యంలో జైలు నుంచి శుక్రవారం విడుదలైన కేజ్రీవాల్ శనివారం ఆప్ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆప్ కార్యకర్తలు, నేతలు భారీ ఎత్తున తరలి వచ్చిన ఈ సమావేశం బహిరంగ సభను తలపించింది. కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'జైలు నుంచి బయటకొచ్చిన తర్వాత ఈ 20 గంటల్లో అనేక మంది ఎన్నికల విశ్లేషకులతో మాట్లాడాను. బీజేపీ కేంద్రంలో అధికారం కోల్పోనుందని స్పష్టమైంది. జూన్ 4న కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోవటం లేదు.

నా అంచనా ప్రకారం బీజేపీకి 220-230 సీట్లకు మించవు. ఇండియా కూటమి అధికారాన్ని చేపడుతుంది. ప్రభుత్వంలో ఆప్ భాగస్వామిగా ఉంటుంది. ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను ఇస్తాం. ప్రజల మనిషి ఢిల్లీ గవర్నర్‌గా ఉంటారు' అని కేజ్రీవాల్ ధీమా వ్యక్తం చేశారు. దేశంలో నియంతృత్వాన్ని నెలకొల్పే ప్రమాదకరమైన ఆలోచనలతో మోదీ ఉన్నారని.. 'వన్ నేషన్ వన్ లీడర్' (ఒకే దేశం ఒకే నాయకుడు) దాంట్లో భాగమని ఆరోపించారు. రష్యాలో పుతిన్‌లాగా.. భారతదేశంలో తాను తప్ప మరొక నాయకుడు ఉండకూడదనేది మోదీ ఆలోచన అని విమర్శించారు. 4 వేల ఏళ్ల చరిత్ర ఉన్న మన దేశం.. నియంతలను ఎన్నడూ సహించలేదని, వారి నియంతృత్వాన్ని ప్రజలు కూకటివేళ్లతో సహా పెకిలించి వేశారని.. ఈసారి కూడా అదే జరగనుందని తెలిపారు.
ఓవైపు ప్రతిపక్ష నేతలను జైలుకు పంపటం, మరోవైపు బీజేపీ నేతలందరినీ రాజకీయంగా అంతం చేయటం ద్వారా రెండు విధాలుగా నియంతృత్వం వైపు అడుగులు వేయాలని మోదీ భావిస్తున్నారని కేజ్రీవాల్ చెప్పారు. మోదీ మళ్లీ గెలిస్తే ప్రతిపక్ష నేతలందరినీ జైలుకు పంపుతారన్నారు. మోదీ హయాంలో బీజేపీ అగ్రనేతలు అద్వానీ, మురళీ మనోహర్ జోషి, శివరాజ్‌సింగ్ చౌహాన్, వసుంధర రాజే, మనోహర్‌లాల్ ఖట్టర్, రమణ్ సింగ్‌లను రాజకీయంగా అణచివేశారని, ఆయన మళ్లీ గెలిస్తే.. యూపీ సీఎం యోగిని రెండు నెలల్లో సీఎం పదవి నుంచి దించుతారన్నారు.
ఆప్ అంతం కోసం మోదీ కుట్ర
ఢిల్లీలో ఆప్ వరుసగా ఘన ఘనవిజయాలు సాధిస్తుండటంతో వచ్చే 20 ఏళ్ల వరకు ఆప్‌ను ఓడించలేమని బీజేపీకి అర్థమై, దొడ్డిదారిన పార్టీని నాశనం చేయటానికి కుట్ర పన్నిందని కేజ్రీవాల్ తెలిపారు. దీంట్లో భాగంగానే తనతోపాటు ఆప్ అగ్రనేతలు మరో ముగ్గురిని అరెస్టు చేసి జైలుకు పంపిందని, ఇలా జరిగి ఉంటే వేరే ఏ పార్టీ అయినా విచ్ఛిన్నమైపోయేదని, కానీ, ఆప్ ఒక ఆలోచనధార కాబట్టి.. ఈ దాడిని ఎదుర్కొని నిలిచిందన్నారు. తనను జైలుకు పంపితే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తాడని, అప్పుడు ఆప్ ప్రభుత్వం పడిపోతుందని బీజేపీ భావించిందన్నారు. ఈ కుట్రను గుర్తించే తాను రాజీనామా చేయలేదన్నారు.

బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరు?
బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరని కేజ్రీవాల్ ప్రశ్నించారు. 75 ఏళ్లు నిండినవారు రాజకీయాల నుంచి వైదొలగాలని మోదీ బీజేపీలో నిబంధన పెట్టారని, అద్వాణీ, జోషిలకు ఈ విధంగానే రిటైర్మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. 'వచ్చే ఏడాది సెప్టెంబరులోమోదీ 75వ ఏట అడుగుపెడతారు. మరి బీజేపీ ప్రధాని అభ్యర్థి ఎవరు? అమిత్‌షాను ప్రధానిగా చేయటానికి మోదీ ఈ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారా" అని ప్రశ్నించారు.

# నియంతృత్వ మోడీ పాలనకు చరమగీతం పాడుదాం

**తెలంగాణ ప్రజల ఆస్తులను లూటి చేసిన భారస ను ఓడించండి**

**ఢిల్లీలో మోడీ, గల్లీలో కేడీలు ఇద్దరు కూడా ఒకటే విధానాన్ని అవలంబిస్తున్నారు**

**బయ్యారం లో ఉక్కు పరిశ్రమ పూర్తి చేయకుంటే రాళ్లతో కొట్టండి**

**మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్**



**మహబూబాబాద్ /గార్ల /మే 11/అక్షరం న్యూస్**

నియంతృత్వ పోకడలు అవలంభిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడాలని, మతోన్మాద బీజేపీ ని, తెలంగాణ ప్రజల ఆస్తులను లూటి చేసిన భారస అభ్యర్థులను మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని మహబూబాబాద్ పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సిపిఐ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సత్యనారాయణ పురం నుండి గార్ల మండల కేంద్రం వరకు 600ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ విగ్రహా కూడలి లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లు పాల్గొని ప్రసంగిస్తు, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కొరకై చేతి గుర్తుకు ఓటేసి బలరాం నాయక్ ను గెలిపించాలని కోరారు. ఉక్కు హామీకీ తుప్పు పట్టించి, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను తెచ్చే రైతన్నల నడ్డి విరిచిన బీజేపీ ని ఓడించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు పరం చేస్తుందన్నారు. భారస పాలనలో తెలంగాణాలో ఫ్రీ కరెంటు కెసిఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయిందని అన్నారు. కేంద్రంలో ఈసారి ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఉపాధి కూలీలకు రోజువారీ కూలి రెండువందులు చెల్లిస్తామని అన్నారు. దేశంలోని ప్రతి మహిళలకు లక్ష రూపాయలు అందజేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, భారస అభ్యర్థులను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీ నిధులను కమిషన్లకు అమ్ముకున్న కవిత ను ఓడించాలని అన్నారు.బయ్యారం లో ఉక్కు పరిశ్రమ నెలకొల్పి తిరుతానని అలా చేయకపోతే తనను నిలదీయాలని,రాళ్లతో కొట్టాలని బలరాం నాయక్ అన్నారు.కార్యక్రమంలో గార్ల పి ఏ సి ఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పీటీసీ ఝాన్సీ లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సిపిఐ, సీపీఎం జిల్లా నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, ఎంపీపీ భట్టు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు...

## క్రికెట్ పోటీల విజేత ఛాలెంజర్ జట్టు.



**శంకరపట్నం/ కరీంనగర్/మే 11 (అక్షరం న్యూస్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం హైస్కూల్లో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కేపీఎల్ ప్రీమియర్ లీగల్– 4 స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ఛాలెంజర్ టీం నిలిచింది.ఆకుబత్తిని లక్ష్మీ – శంకరయ్య జ్ఞాపకార్థం వారి తనీయులు విజయ్ కుమార్ బ్రదర్స్ నిర్వహించారు. ఈ క్రికెట్ పోటీలు అధ్యంతంగా అలరించాయి. శుక్రవారం ఫైనల్ జరుగగా హంగ్రీ చీతాస్ వర్సెస్ ఛాలెంజర్స్ జట్టు మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఛాలెంజర్ టీం విజేతగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆకుబత్తిని కుటుంబ సభ్యులు సామల మార్కండేయ,శ్రీమన్,దేవేందర్,సత్యనారాయణ,సుధాకర్,గాజుల శ్రీనివాస్, వంగోజు సంపత్, మోహిన్, గుర్రం శ్రీకాంత్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,పంజాల సంపత్ గౌడ్,అన్నారపు తిరుపతి క్రీడాకారులు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం.



**శంకరపట్నం /కరీంనగర్/మే 10(అక్షర న్యూస్)**

శంకరపట్నం మండలం చింతలపల్లి లో కెసిఆర్ అభివృద్ధి చేసిన పనులను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు. బి ఆర్ ఎస్ నాయకుడు 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందిన కరపత్రాలను, ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పల్లె సంజీవరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు స్వామి, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,చింతల శ్రీనివాస్, పల్లె సదాశివరెడ్డి,పల్ల తిరుపతి,పల్లె తిరుపతిరెడ్డి,నిమ్మశెట్టి వీరస్వామి,కేశవేణి సమ్మయ్య, సదయ్య,రమేష్, పోరెడ్డి మల్లారెడ్డి, అల్లెపు రాజయ్య,సమ్మయ్య, శనిగరపు కుమారస్వామి, బోయిన దేవరాజ్, కేశవేణి కుమార్,రాజయ్య, సమ్మయ్య లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా సిపిఐ ప్రచారం



**శంకరపట్నం/కరీంనగర్ /మే 10 (అక్షరం న్యూస్ )**

ఇండియా కుటమిలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా శంకరపట్నం మండలం కేశవపట్నం,ఇప్పలపల్లి గ్రామాలలో సిపిఎం పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలకు కరపత్రాలను అందించి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పిట్టల సమ్మయ్య, సాగర్,కన్నం సదానందం,తాడవేణి రవి,వెంకటస్వామి,రామస్వామి, తిరుపతి,మేకల రవి,పరమేష్ పాల్గొన్నారు.

## కమలం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

**శంకరపట్నం/కరీంనగర్ /మే 10 (అక్షరం న్యూస్ )**

శంకరపట్నం మండలం ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ మంద సత్యనారాయణ,సింగల్ విండో డైరెక్టర్ వెంగళ ప్రవీణ్,మాజీ వార్డు మెంబర్ వెంగళ ప్రవీణ్,కోఆప్షన్ సభ్యులు పంజాల స్వామి,నాయకులు శ్రీనివాస్, సంపత్ రెడ్డి,రజనీకాంత్,వెంగళ ప్రవీణ్,బైరి రాజయ్యలు మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో బండి సంజయ్ సమక్షంలో కాషాయం తీర్థం తీసుకున్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ పై ఉన్న నమ్మకంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు చేరడంతో పార్టీకి మరింత నూతన ఉత్సవం ఏర్పడుతుందని ఆయన ఆకాంక్షించారు. నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి నరేంద్ర మోడీతో సాధ్యమవుతుందని కరీంనగర్ ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే ఘనత బండి సంజయ్ కి ఉందని తెలిపారు.బండి సంజయ్ ని పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దండు కొమురయ్య, జిల్లా నాయకులు మాడ వెంకటరెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి,మండల నాయకులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్,మధు,జగ్గారెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.



# టీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే

**– మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**కరీంనగర్, తిమ్మాపూర్ మే 11 (అక్షరం న్యూస్)**



తిమ్మాపూర్ మండలం ఎల్ఎండిలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ.....బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి అవినీతిపరులను రక్షించారే కాని శిక్షించలేదని, కాంగ్రెస్ పాలనలో టుజీ స్కాం లో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మంత్రివర్గంలో ఉన్న రాజాను, నీ మొలిని మన్మోహన్ సింగ్ జైల్లో పెట్టారని గుర్తించాలని సూచించారు. మోడీ ఏది చెప్పినా అబద్దాలేనని అవినీతిపరులైన వంగవీటి గీత లాంటి వాళ్ళను అవినీతిపరులు కాదని చెప్పాడని, బేటి బచావో బేటి పడావో అని చెప్పి ఆడపిల్లలపై అగైత్యాలు జరుగుతున్న మోడీ పట్టించుకోలేదని కుస్తీ పోటీదారురాళ్ళైనా సాక్షిమాలిక్, బొగాట్ పై బ్రిజ్ భూషణ్ అఘాయిత్యానికి పాల్పడగా ప్రధానమంత్రికి వినతిపత్రం ఇస్తే బ్రిజ్ బిభూషణ్ పై మోడీ ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని దీంతో పోటీదారురాళ్ళు తమ మెడల్స్ ని ప్రధానమంత్రి ఇంటి ముందు పడేసారని, వారు జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తే పట్టించుకోకపోగా పోలీసులతో కొట్టించారని ఈ పదేళ్ల బిజెపి పాలనలో స్త్రీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయని అన్నారు.సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగుల పేరిట యువతను మోడీ మోసం చేశారని ఇదేకాక మతాల పేరుతో యువతను రెచ్చగోడుతున్నాడని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయవద్దని కోరారు. నాలుగు నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ఓటు వేయకుండా ప్రజలు బొందపెట్టారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే కేంద్ర మంత్రిగా నామ నాగేశ్వరరావును చేస్తామని ఒక మాటలతో పార్టీతో టిఆర్ఎస్ పార్టీ అంటకాగుతుందని ప్రజలు దీన్ని గమనించాలని సూచించారు. కావున పార్లమెంట్ ఎన్నికల్లో రాజేందర్రావుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ..... బ్రిటీష్ సామ్రాజ్య వాదాన్ని గడగడలాడించి వేలాదిమంది రక్త తర్పణం చేసి 200సంవత్సరాల బ్రిటిష్ పాలనను పారద్రోలి ఈ దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువస్తే స్వాతంత్ర్యానంతరం పది సంవత్సరాల కాలంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో పరిపాలన చేస్తుందని,బిజెపి గనుగ మూడవ సారి అధికారంలోకి వస్తే మరో వంద సంవత్సరాలు స్వాతంత్ర్యం కోసం కొట్లాడే ప్రమాదం ఉన్నదని కమ్యునిస్టు పార్టీ కేసిఆర్ నియంతృత్వ పాలన ఓడించాలనే సంకల్పంతో కాంగ్రెస్ గెలుపు కు కృషి చేసిందని భారతదేశానికి ప్రమాదం బిజెపి పార్టీ అని కావున ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి,మంది పవన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొపు మల్లారెడ్డి ,మామిడి అనిల్ కుమార్, చెన్నవేణి రవి,పోలు రామ్, తమ్మనవేణి రమేష్ , మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబ్బు, మద్యం రవాణాకు చెక్

**ఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ వాహనాల తనిఖీ**

**50 వేలకు మించి నగదు రవాణా చేస్తే జప్తు చేస్తాం**

**ఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారి ఏ టి డి ఓ భాస్కర్.**



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మే 11/ అక్షరం న్యూస్:-**

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలాఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అప్రమత్తమెయి డబ్బు, మద్యం రవాణాకు చెక్ పెడుతున్నారు. శనివారం కొత్తగూడ, గంగారం మండలాల్లో పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో మండల ఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారులు ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ, గంగారం మండలాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగాఎన్నికల ఫ్లయింగ్ స్కార్డ్స్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి వాహనము క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని 50 వేలకు మించి నగదును రవాణా చేసినట్లయితే జప్తు చేయడం జరుగుతుంది. సరైన పత్రాలతో రవాణా చేయాలని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పెద్ద మొత్తంలో బట్టలు,వస్తువులు,బంగారం,వెండి,మద్యం రవాణా చేసినట్లయితే జప్తు చేసి ఎన్నికల అధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడైనా మద్యం రవాణా జరిగిన పెద్ద మొత్తంలో వస్తువులు నిల్వ ఉన్న తక్షణమే సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్, కెమెరామెన్, తదితరులు పాల్గొన్నారు.

## మద్నూర్ కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించిన పోలీస్ సిబ్బంది





**మద్నూర్ /మే 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది, పాల మిల్ట్రీ బలగాలు కవాచు నిర్వహించడం జరిగిందని మద్నూర్ ఎస్. ఐ. శ్రీకాంత్ తెలిపారు. శనివారం రోజున మద్నూర్ కేంద్రంలోని పలు కాలనీలలో పోలీస్ సిబ్బంది కవాచు నిర్వహించారు. ఎస్. ఐ. శ్రీకాంత్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అన్ని వర్గాల వారు, గ్రామాలలో ప్రజలు శాంతియుతంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా అవంచానియా సంఘటనలు జరగకుండా , అల్లార్లకు పాల్పడకుండా, ప్రజలు సోదర భావం తో ఎన్నికలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరిగే వరకు ఉమ్మడి మద్నూర్, డో%శీ%గ్లీ మండలాలలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా గొడవలు చేసిన చట్టపరమైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## కొడ్చిరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన గ్రామస్తులు

**మద్నూర్ /మే 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం కొడ్చిరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరడం జరిగింది. మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కాంతారావు కండువాలు వేసి స్వాగతం పలికారు. కొడ్చిరా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బలోపేతం తో పాటు ప్రజలు స్వయంగా పార్టీలో చేరడం జరుగుతుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు అభివృద్ధి పనులు, గతంలో ఎంపీ గా ఉన్నపుడు ఇప్పుడు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ యొక్క అభివృద్ధి పనులకు నియోజక వర్గంలో ప్రజలు, ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే కాంతారావు గ్రామ గ్రామన ప్రచారా బాధ్యతలు చేపట్టి జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ భారీ మెజారిటీ కోసం మమ్మరం ప్రచారం నిర్వహించి ఓటర్లను అవగాహన కల్పించడం జరిగింది. చివరి రోజున ప్రచారా భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ఎమ్మెల్యే కాంతారావు కంటికి నిద్ర లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కోసం శ్రమించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, కోఆర్డినేటర్ సాయి పటేల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు, కొడ్చిరా మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్, పార్టీ సీనియర్ నాయకుడు రామ్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్ , రమేష్ వాటానాల్వార్, కొండా గంగాధర్, బాబా సెట్, జావీద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం...

## – ఎమ్మెల్యే మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/మే11/అక్షరం న్యూస్:-**
కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు.శనివారం నాడు మండలంలోని అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకై కాంగ్రెస్ శ్రేణులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బలరాం నాయక్ ను గెలిపించినట్లయితే ఎమ్మెల్యే,ఎంపీ నిధులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుందని,ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు వచ్చే విధంగా రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయినట్లయితే పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు మరియు చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు వారి అకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు.స్వామినాథన్ కమిషన్ ఆధారంగా రైతులకు పండించిన పంటలకు మద్దతు ధర వచ్చే విధంగా చట్టాన్ని చేయడం జరుగుతుందని, పేదలందరికీ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను మూడు నెలలలో నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు.బిజెపి పార్టీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు తీసివేసే కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు వ్యతిరేకిగా నల్ల చట్టాలు తెచ్చిన బిజెపి పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఇచ్చిన హామీలు కూడా అమలు చేయనటువంటి నాయకులు నేడు కాంగ్రెస్ పార్టీ మూడు నెలల పరిపాలనలో హామీలు నిలబెట్టుకోవడం లేదని అనడం సిగ్గుచేటన్నారు.ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేనటువంటి మీరు,అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఇవ్వనటువంటి మీరు,బీసీ బంధు దళిత బంధు అర్హులకు కాకుండా మీ తాబేదారులకు ఇచ్చి నిజమైన లబ్ధిదారులను పక్కన పెట్టిన ఘన చరిత్ర కలిగిన మీరు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.ప్రజలందరూ మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి చేతిగుర్తుపై ఓటు వేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి చొరవతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి,అంబేద్కర్ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా,సోమారం శ్రీరాములు,కళ్లెం సారంగ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కొనకటి వెంకటరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు హనుమంతరావు నగర్ కాలనీ నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వీరందరికి కాంగ్రెస్ కండువాను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు గుగులోత్ దస్రునాయక్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు కళ్లెం.శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బానోత్ బద్రు నాయక్,అయూబ్ ఖాన్,గ్రామ శాఖ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,లింగాల నేతాజీ,జన్ను కటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి,డాక్టర్ యు ఏకాంతం,కొనకటి మహేందర్ రెడ్డి,తరాల వీరేష్, ప్రభురాణి,ఆరెద్రపు కుమార్,లాకావత్ మంగమ్మ బాలు,కుమ్మగిరి మంజుల,భోగం రమాదేవి,సప్పిడి గుట్ట తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు రవి నాయక్ పాల్గొన్నారు...

# రాజ్యాంగాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి....

**మహబూబాబాద్/కేసముద్రం/మే11/అక్షరం న్యూస్:-**
భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం నాడు కేసముద్రం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..బిజెపి విధానాల వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను మోడీ ప్రభుత్వం కాలరస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం మార్చేందుకు కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన రిజర్వేషన్లను రద్దు చేయడానికి బిజెపి ప్రభుత్వం ముమ్మురంగా ప్రయత్నం చేస్తుందని,మతాల పేరుతో,కులాల పేరుతో దేశంలో విధ్వంస కాండను కొనసాగిస్తుందన్నారు.లౌకిక భారతదేశంలో మతతత్వ విధానాలు ప్రమాదం అన్నారు.భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత వనిలో మనువాద సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి మత రాజకీయాలను బిజెపి చేస్తుందని విమర్శించారు.10 సంవత్సరాల పాలనలో దేశాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు.కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ,ధనవంతులకు ఊడిగం చేస్తూ పేదలపై భారం మోపుతూ కార్పొరేట్ శక్తులకు రాయితీలిస్తూ,ఒక్క శాతం ఉన్న ధనవంతులకు లాభాలు చేకూరే విధంగా చట్టాలను తీసుకొచ్చిందన్నారు.రైతు తన భూమిలో తానే కూలిగా మారే నల్ల చట్టాలను కేంద్ర బిజెపి సర్కార్ తీసుకువస్తే దానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతంగం ఉద్యమించిన నేపథ్యంలో వేలాదిమంది రైతులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు.భారతీయ ప్రజల సహజ సంపదలైన,లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మడమేనా దేశభక్తి అంటే అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు 100 రోజుల్లో నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేస్తామని చెప్పిన బిజెపి జూటా మాటలను నమ్మి గద్దెనెక్కిస్తే ప్రజలను నిలువు దోపిడీ చేసే విధంగా ధరలను విపరీతంగా పెంచిందన్నారు. నిరుద్యోగ యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ నీటి మూటలైనన్నారు.నల్లధనాన్ని వెలికి తీస్తామని పెద్ద నోట్లను



రద్దు చేయడం వలన వేలాది మంది ప్రజలు బ్యాంకుల ముందర నిలబడి తమ ప్రాణాలను కోల్పోయారని,ఇప్పటివరకు ఒక్క పైసా కూడా నల్లధనం వెలికి తీయకపోవడం నీచ రాజకీయానికి నిదర్శనం అన్నారు.ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బిజెపి సర్కార్ కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మన హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని గెలిపించాలని అన్నారు...

## ఎన్నికల ఏర్పాటును పర్శిలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**మద్నూర్ /మే 11 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
ఈనెల 13 సోమవారం జరగబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ గారు సందర్శించారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, అదేవిధంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి గారిని ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. (డిస్ట్రిబ్యూషన్)ఎన్నికల సామాగ్రి అందించే రోజు, పోలింగ్ అయిన రోజు సాయంత్రం (రిసెప్షన్) పోలింగ్ సిబ్బందికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు.అదేవిధంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రం వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ గారికి ఆదేశించారు. అనంతరం సలాబత్పూర్ చెక్పోస్ట్ ను తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ రిజిస్టర్ మెయింటెనెన్స్ తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీకి సంబంధించిన రికార్డు లను పరిశీలించారు. జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి, మద్నూర్ మండల తహసిల్దార్ ఎం.డి ముజీబ్, పిట్లం, డోంగ్లి, పెద్ద కొడకాల్ తాసిల్దార్లు వేణు గోపాల్, రేణుక చౌహన్, దశరథం అదేవిధంగా నాయబ్ తాసిల్దార్ భరత్, ఎలక్షన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దవార్ శంకర్ మరియు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరేస్తాము



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే11 / అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని గండిపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జల్లి వెంకటేష్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ నియంతృత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి పట్టం కట్టారని తెలిపారు. సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం అమలుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.బీజేపీది విభజించు, పాలించు సిద్దాంతం అని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఆయన కోరారు.

# బీజేపీ బిఆర్ఎస్‌లు ఎన్ని కుట్రలు చేసిన గెలుపు నాదే

### -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



**కోరుట్ల మే 11 (అక్షరం న్యూస్)**
బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కుట్రలు చేసిన గెలుపు తనదేనని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జువ్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అరవింద్ బిఆర్ఎస్ ఓట్లు పొందాలనే ఆలోచనతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి బిఆర్ఎస్ గెలుపుకు సహకరించారన్నారు. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో తన గెలుపు కొరకు బిఆర్ఎస్ తో ఒప్పందం పెట్టుకున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ఓట్లు బీజేపీ కి బదిలీ కొరకే కుట్ర జరిగిందన్నారు.ఎంపీ గా అరవింద్ 5 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏమి జరగలేదన్నారు. ఇప్పటికి పసుపు బోర్డు ఏర్పాటు జరగలేదని తానే ఒప్పుకొని మళ్ళీ ఓట్లు రాబట్టుకోవాలనే ఉద్దేశంతో నిజమాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తా అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిజమాబాద్, కరీంనగర్ లో ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లే వారి సౌకర్యార్థం పాస్ పోర్ట్. కార్యాలయాల ఏర్పాటు కు కాంగ్రెస్ నాయకులే కృషి చేసారన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని ఏ ఒక్కటీ బీజేపీ చెయ్యలేదని తిరుపతి రైలు కరీంనగర్ వరకు వస్తుంది దాన్ని నిజమాబాద్ వరకు పొడిగించే అవకాశం ఉన్నా ఉపయోగించుకోలేదన్నారు. అలా చేయడం వల్ల జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, కమ్మర్ పల్లి, ఆర్మూర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడేదన్నారు. కరీంనగర్ స్మాట్ సిటీ అయితే నిజమాబాద్ నేటికి ఎందుకు కాలేదని, ముస్లిం మైనారిటీ లను పక్కన పెడితే ఎస్సీ, ఎస్టీ వెనకబడిన తరగతుల వారిని చేసింది ఏముందని ప్రశ్నించారు. అదనపు రిజర్వేషన్ కల్పన కు అవకాశం ఉన్నా చేయలేదన్నారు. తనకు రాజకీయ జన్మ ఇచ్చింది జగిత్యాలనే అన్నారు. తన గెలుపు ను ఎవరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేసారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సమిష్టి గా చేసిన కృషిని మెచ్చుకున్నారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి నిరంతరం ప్రజల కొరకు పని చేసే నాయకుడని ఆయన ఒక వ్యక్తి కాదు శక్తి అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఏ గ్రామం వెళ్లినా ప్రజలు జీవన్ రెడ్డి కి మద్దతు పలుకుతున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డి ని గెలిపిస్తే కోరుట్ల కు వందల కోట్లు నిధులు మంజూరు చేస్తా అని అనడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలు ఆలోచన చేసి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉన్నందున ఈనెల 13 న ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు ఎంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, చిట్ మెల్లి రంజిత్ గుప్తా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం.

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మే 11 (అక్షరం న్యూస్)**
సాయంత్రం 05 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు సభలు, సమావేశాలు రద్దు, ప్రజలు గుంపులుగా ఉండొద్దు. పటిష్ట పర్యవేక్షణలో భాగంగా ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలి... జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ బాలస్వామి, సిద్దిపేట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా ఓటర్స్ వివరాలు పోలింగ్ స్టేషన్స్ లోకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, %జుజఎ% కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు పి ఓ, ఓ పి ఓ, వివరాలు రిజర్వ్ లో ఉన్న బి యు, సి యు వివి ఫాట్స్, కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సర్వీస్ ఓటర్స్ వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్ సిసి టీవీ డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్ పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు చేయుట పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ వివరించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదు' అని కలెక్టర్ వెల్లడించారు ఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు.ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా నిత్యం ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.మెదక్ జిల్లా పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఇందులో లో 2124 పోలింగ్ స్టేషన్లో 18,28210ఓటర్స్ ఉన్నారని 1244లొకేషన్స్ ఉన్నాయని తెలిపారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 93% ఓటర్స్ కు అందించామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు.ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవడం కొరకు జిల్లా కలెక్టర్ కేంద్రంలో సౌకర్యవంతంగా వినియోగించుకుంటున్నారని క్షేత్రస్థాయిలో చిన్న చిన్న సమస్యలు తలెత్తిన నివృత్తి చేసుకొని ఇప్పటివరకు85 శాతం మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు .ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలలో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణ టీమ్స్ 24 గంటలు పాటు నిరంతరాయంగా పటిష్ట నిఘాలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ. తప్పక పాటించాలని, ఉల్లంఘన జరిగితే ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేసారు.కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఆర్ ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు,%వజఎ% లను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, విడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారుఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు

పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాం పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట పర్యవేక్షణ చేస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, 45 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో లాండ్ ఆర్డర్కు విఘాతం కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అదనపు బలగాలు ,డిఎస్పి, సి ఐ స్థాయి నుంచి బందోబస్తు నిర్వహిస్తారని 48 గంటల పోలీసులు శాఖ అప్రమత్తంగా ఉంటుందన్నారు.మొత్తం 171 కేసులకు గాను 241 మందిని బైండోవర్ చేశామన్నారు. ఈ ఎన్నికల్లో 88 లక్షల నగదు ,3,400 లీటర్ల మద్యం ,2000 క్వింటాళ్ల పీ డీ ఏస్ బియ్యం ను సీజ్ చేశామని మొత్తం రూపాయలు 1కోటి 45 లక్షల వరకు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, ఎన్నికల పర్యవేక్షకులు హరి దీప్ సింగ్,,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసింది

**-బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి**
**-ప్రజలు బిఆర్ఎస్ పై పూర్తి నమ్మకంతో ఉన్నారు**
**-కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

**కోరుట్ల మే 11 (అక్షరం న్యూస్)**

తెలంగాణ సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అనేక రకాలుగా అభివృద్ధి చెంది అన్ని వర్గాల వారికి మేలు జరిగిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచార గడువు చివరి రోజు కావడంతో పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేపట్టినప్పటి నుండి అడుగడుగునా ప్రజలు బిఆర్ఎస్ కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పై నమ్మకంతో ఉన్నారని ఈ ఎన్నికల పోటీ 10 ఏళ్ల నిజానికి 5 ఏళ్ల అబద్దానికి మధ్య జరుగుతున్న పోటీ అన్నారు. కేసీఆర్ రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ చెరువు నీళ్ల తో నిండి కళకళలాడాయన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెరువులన్ని ఎడారి ని తలపిస్తూన్నాయన్నారు. బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చింది బిఆర్ఎస్సె అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో బీడీ కార్మికులే ఎక్కువగా ఉన్నప్పటికి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వడంలో విఫలం అయ్యిందన్నారు. బీడీ కార్మికులు ఆలోచన చేసి ఓటు వెల్లాలని కోరారు. కేంద్రంలో బీజేపీ రైతులను నమ్మించి మోసం చేసిందని, పసుపు బోర్డు ఏర్పాటు, చక్కెర కర్మాగారాలు పునః ప్రారంభానికి నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మీ పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేటి కి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యారన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఏర్పాటు కావలసిన కంపెనీలలో కేమ్స్ కంపెనీ గుజరాత్ కు తరలిపోగా మరో కంపెనీ చెన్నైకి తరలిందని ఇది కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యం అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ హయాంలోనే కల్పించబడ్డాయి అన్నారు. ప్రజలు ఆలోచన చేసి అభివృద్ధి చేసిన వారికి పట్టం కట్టాలన్నారు. ఈ నెల 13 న ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అన్నం అనీల్, మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, నాయకులు మెలుమూరి రాజమురళి, సజ్జు, అన్వర్, జాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## కావ్య గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దాం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 11 :

స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గం ఇంచార్జ్ సింగపురం ఇందిరా ఆదేశానుసారం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కన్నాయపల్లి, బానాజీపేట, నారాయణపురం, ఎల్లారెడ్డిగూడెం, నిడిగొండ, రఘునాథపల్లి గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం శనివారం జరిగింది ఈ సందర్భంగాపలువురు నాయకులు మాట్లాడుతూ మే 13వ జరిగే ఎలక్షన్లకు ఏ విధంగా మన ప్రణాళిక ఉండాలనేది ప్రతి ఒక్క కార్యకర్త ఈ రెండు రోజులు కష్టపడి అధిక మెజారిటీ రావాలని ప్రతి ఒక్క నాయకులకు సూచన ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, పోకల శివకుమార్ ,లోనే శ్రావణ్, నీలం యువరాజ్, తో పాటు ఆయా గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీలో చేరిన మాజీ వార్డ్ సభ్యుడు భీమర లక్ష్మణ్



కరీంనగర్/చిగురుమామిడి/మే 11(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యులు భీమర లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీ లో చేరారు. వారికి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. వీరి తో పాటు, ప్రముఖ వ్యాపార వేత్త వేముల సదానందం, అప్పాల కుమార్, మౌటం అనిల్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ మాట్లాడుతూ..పదేళ్ళ నరేంద్ర మోడీ పాలన ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు, మళ్ళీ కేంద్రంలో మోదీ ప్రభుత్వం వస్తేనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్, మాజీ మండల అధ్యక్షుడు ఆచ్చ రవీందర్,సీనియర్ నాయకులు గట్టు ఎల్లయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ హస్తం... పేదల నేస్తం

**జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్**



కరీంనగర్/ చిగురుమామిడి/మే 11(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జడ్పీ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ... గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన స్పందన ఉందని, కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతములో గెలిచిన ఎంపీలు కరీంనగర్ అభివృద్ధి కోసం చేసిందేమి లేదని అన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కేంద్రములో అధికారంలో ఉండి వచ్చిన ఎంపీ ల్యాడ్స్ నిధులు పూర్తిగా ఖర్చు చేయలేక పోయారని, అదనపు నిధులు తెచ్చిన దాఖలాలు లేవన్నారు.నియోజకవర్గ అభివృద్ధిపై సరైన అవగాహన లేదని, ప్రజా సమస్యల పరిస్కారములో పూర్తిగా విఫలమయ్యారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, నాయకులు పన్యాల శ్యామ్ సుందర్ రెడ్డిలు మాట్లాడుతూ బీజేపీ మతము పేరా యువతలో చిచ్చు పెట్టాలని చూస్తున్నరన్నారు. దేశంలో భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని, ప్రజలు విచక్షణతో విజ్ఞతతో ఆలోచించి భాజాపా ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వములో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచనతో సమగ్రాభివృద్ధి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూల లచ్చిరెడ్డి, వంగ కనకయ్య, సిపిఐ నాయకులు తేరాల సత్తయ్య, గూడెం లక్ష్మి, బెజ్జంకి అంజయ్య, పోలు స్వప్న, పొన్నం సంపత్, బుర్ర శ్రీనివాస్, కోనేటి రాములు, పెసరి శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, దులిమిట్ట నర్సింహా రెడ్డి, సంజీవ్ కుమార్, పోతర్ల శివాంజనేయులు, సౌదరి మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎస్సై బండి రాజేష్**




కరీంనగర్/ చిగురుమామిడి/ మే 11(అక్షరం న్యూస్)చిగురుమామిడి మండల ప్రజలు ప్రశాంత ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి వారు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద గుమ్మి కూడి ఉండరాదని అన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మద్యం,డబ్బులు పంపిణీ చేపడితే, పట్టుబడిన వారిపై చర్యలు తప్పవన్నారు.

## బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు



జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) మే 11:

భారత రాష్ట్ర సమితి గెలుపును ఎవరు ఆపలేరని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ అన్నారు స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ ఆదేశానుసరం

శనివారంరఘునాథపల్లి మండలలోని జాఫర్ గూడెం, మంగలిబండ తండా, ఆంధ్ర తండా, పొట్టిగుబాడి తండా, లక్ష్మి తండా, ఇబ్రహీంపూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారాల రమేష్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ, ఉపాధి హామీ పనిలో ఉన్న వారికీ మజ్జిక ప్యాకెట్స్ పంపిణి చేస్తూ ఎన్నికలలో బి,ఆర్, ఎస్ పార్టీ గెలుపు కోసం అందరూ నాలుగో నెంబర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోత్ శారదా, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ శాగా నగేష్, కావటి రవి, ఈశ్వర్, రాజు, హుస్సేన్, గాన్నోజు మధు, జోగు శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు నెంబర్లు మాజీ సర్పంచులు పార్టీ శ్రేణులు పార్టీ శ్రేణులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## మరోసారి మోడీ సర్కార్ కి అవకాశం ఇవ్వండి

- **కరీంనగర్ లో బండి సంజయ్ ని భారీ మెజారిటీ తో గెలిపించండి**
- **బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**



చొప్పదండి /కరీంనగర్, మే 11( అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో శనివారం రోజున బారతీయ జనతా పార్టీ ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, గుమ్లాపూర్ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో పది సంవత్సరాలుగా ఎలాంటి అవినీతి లేకుండా పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం అని, అన్ని గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు అందించి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను కేటాయించినటువంటి ప్రభుత్వమని, భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న 370 ఆర్టికల్ రద్దు, 33 శాతం మహిళలకు రిజర్వేషన్, దేశ రక్షణ రంగంలో అనేక నిధులు కేటాయించి ఆయుధాలను మనదేశంలో తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి ఎగుమతి చేస్తున్నటువంటి దేశంగా ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామి దేశంగా నిలిపినటువంటి వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని, ఈ పార్లమెంటు ఎన్నికలలో ఓటర్లందరు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ కి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి దేశ ప్రధానిగా మూడోసారి నరేంద్ర మోడీ కి అండగా నిలవాలని కోరుచున్నామన్నారు.ఈ ప్రచార భాగంలో దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ, బూత్ అధ్యక్షులు విలాసాగరం అంజయ్య, బద్దనపల్లి రాజేందర్, మండల సతీష్, కోలపురి కార్తీక్, సిర్ర తిరుపతి ,కోట శ్రీనివాస్,ఆగారెడ్డి ,మనీ గంగయ్య నరేష్, మహిళలు పాల్గొన్నారు

## బండి సంజయ్ కి అంబేద్కర్ మెమెంటో అందచేసిన వడ్లూరి సుధాకర్



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి అంబేద్కర్ మెమెంటో ను అందచేసిన చొప్పదండి పట్టణ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు వడ్లూరి సుధాకర్

చొప్పదండి /కరీంనగర్, మే 11 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి అంబేద్కర్ చిత్రపటాన్ని (మెమెంటో ను ) చొప్పదండి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు వడ్లూరి సుధాకర్ అందచేశారు.

చొప్పదండి పట్టణంలో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కి సుధాకర్ మేమేంటోను అందచేశారు. ఈ సందర్బంగా వడ్లూరి సుధాకర్ మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి అభిమానం తో అంబేద్కర్ మెమెంటో ఇవ్వటం ఏంతో సంతోషం గా ఉందని అన్నారు.

## కాంగ్రెస్ వచ్చింది కష్టాలను తెచ్చింది

**రాష్ట్రంలో చేతకాని ప్రభుత్వ పాలన నడుస్తుంది...**

**- ప్రజల కోసం పుట్టిందే బిఆర్ఎస్...**

**- జాటోత్ హరీష్ నాయక్...**



మహబూబాబాద్/కేసముద్రం/మే11/అక్షరం న్యూస్:-

గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వ పాలన రాష్ట్రంలో నడుస్తుందని బిఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ అన్నారు.శనివారం నాడు కేసముద్రం పట్టణ కేంద్రంలోని గిర్ని తండ,కట్టు కాలువ లో పట్టణ ఉపాధ్యక్షుడు మిట్ట గడుపుల మహేందర్ ఆధ్వర్యంలో మాలోతు కవిత గెలుపు కొరకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగితే నేటి కాంగ్రెస్ పాలనలో ప్రజలను అష్ట కష్టాలకు గురిచేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ,రైతుబంధు,రైతు బీమా వంటి పథకాలను అమలు చేయకుండా నిండా ముంచిందన్నారు.అధికారం కోసం మాయమాటలు చెప్పారే తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు.మళ్లీ కాంగ్రెస్కు ఓటు వేస్తే మరో శ్రీలంకను చూసినట్లే అవుతుందని పేర్కొన్నారు.మార్పు కావాలని ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి నేడు కష్టాల పాలవుతున్నారని,మరోసారి కాంగ్రెస్కు ఓటు వేస్తే మరిన్ని కష్టాలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని షష్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,గుంజపొడుగు కొమ్మాల్, చిట్యాల వీరన్న,రేణిగుంట్ల సుధాకర్,తరాల వెంకన్న,బిర్రు వెంకన్న,నరసింగం వెంకన్న,ఆంగోత్ రమేష్,వంగాల అశోక్ తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ఎండగట్టాలి..

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదూరి ప్రేమ్ కుమార్**



ఖమ్మం/ వైరా మే 11 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు ఆదూరి ప్రేమ్ కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డు 206వ బూత్ లో బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అందించిన సేవలను వారికి గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను వివరిస్తూ గడప గడపకు విస్తృత ప్రచారం నిర్మించారు, ఈ కార్యక్రమంలో దేవరపల్లి కాంతారావు, మమ్మీ వంశీ, పమ్మి సాయి , చాట్ల దానియేలు, మోదుగు వాసు, కొమ్ము మల్లయ్య, మోదుగు తిరుమలేష్ కర్లగంటి నాగరాజు, కుక్కల కోటి, నల్లగట్ల రమేష్ , పమ్మి వంశీ, మోదుగు నాగరాజు, పాల్గొన్నారు.



# బండి సంజయ్ కుమార్ కి 2 లక్షల పైన మెజారిటీ

**మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య**



చొప్పదండి/ కరీంనగర్, మే 11(అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు మండలము లోని గుండి గోపాల్ రావుపేట్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రివర్యులు సుద్దాల దేవయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ. బిజెపి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కరీంనగర్ ప్రజల ఆశీర్వాదంతో 2 లక్షలపై మెజారిటీ తో విజయం పొందబోతున్నారని, అంతేకాకుండా భారతదేశం స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అవుతుంది, కానీ తెలంగాణలో అన్ని జిల్లాలకు హైదరాబాదు నుండి రైల్వే మార్గం ఉంది కానీ కరీంనగర్ వరకు మాత్రం ఏ ప్రధానమంత్రి కూడా రైల్వే మార్గాన్ని ఇవ్వలేదు. కానీ ప్రస్తుతం సిద్దిపేట, సిరిసిల్ల వరకు రైల్వే పనులు పూర్తవుతున్నవి ఈ ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిదేనని అన్నారు.అంతేకాకుండా గ్రామాల్లో ఇంకుడు గుంతక, స్మశానవాటికలు, రైతు వేదికలు, మరుగుదొడ్లు , జాతీయ రహదారులు ఇలా ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేశారు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, . అంతేకాకుండా నరేంద్ర మోడీ కరోనా కష్ట కాలంలో మన దేశమే కాకుండా ఇతర దేశాలకు కూడా వ్యాక్సిన్ని పంపించారు. దేశ ప్రజలందరికీ ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ఇప్పించారు, కరోనా కష్ట కాలంలో దేశంలో పేద కుటుంబాల అందరికీ ఉచిత బియ్యం పంపించేశారు. ప్రస్తుతం కూడా ఉచితంగానే పంపించేస్తున్నారు అని అన్నారు.అంతే కాకుండా రష్యా ఉక్రెన్ యుద్ధ సమయంలో కూడా అక్కడ చదువుతున్న విద్యార్థులను క్షేమంగా మన దేశానికి క్షేమంగా వచ్చేలా చేసిన వ్యక్తి నరేంద్ర మోడీ అని, ఇలా అనేక గొప్ప కార్యక్రమాలు చేసిన ఘనత నరేంద్ర మోడీ కావున భారతదేశ ప్రజలందరూ మళ్లీ తిరిగి నరేంద్ర మోడీ గారిని మూడవసారి భారతదేశ ప్రధానిగా ఎన్నుకోబోతున్నారన్నారు . కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కూడా రెండు లక్షల పై మెజారిటీతో గెలవబోతున్నారు అని దేవయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఉప్పు రామకృష్ణ, మరియు రాష్ట్ర, జిల్లా, మండల, నాయకులు వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా ఆర్యవైశ్యుల ఓట్లన్నీ రఘురాం రెడ్డికే..




### వైరా ఆత్మీయ సమ్మేళనంలో ప్రకటన ..

ఖమ్మం / వైరా మే 11 (అక్షరంన్యూస్)

వైరా: ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ ఓట్లన్నీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికే వేస్తామని.. వైరా పట్టణ ఆర్యవైశ్యులు ప్రకటించారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఏర్పాటు చేసిన సమ్మేళనంలో ఈ మేరకు తమ మద్దతు తెలిపారు. ఆర్యవైశ్యులమంతా మహాత్మా గాంధీ కాలం నుంచి కాంగ్రెస్ పట్ల సానుకూలంగా ఉన్నామని, మతతత్వ బీజేపీ విధానాలను తిప్పికొట్టేందుకు ఈ ఎన్నికల్లో సంపూర్ణంగా.. కాంగ్రెస్ కే ఓటేస్తామని అన్నారు.

### బీఆర్ఎస్, బీజేపీలను నమ్మొద్దు..: రఘురాం రెడ్డి

పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ రాష్ట్రానికి ఏమీ చేయలేదని, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజల నెత్తిపై వేసి దిగిపోయాడని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఈ పార్టీ బీజేపీ కి బీ పార్టీ లాగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మతతత్వ బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ప్రమాదకరం లోకి నెట్టిందని తెలిపారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు, రాజ్యసభ సభ్యురాలు, ఎమ్మెల్యేల సమన్వయంతో ప్రజా సేవ చేసుకుంటానని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. లికేసీఆర్ ను ఇంటికి పంపాం..ఇక మోదీని గద్దె దించుదాం:ఎమ్మెల్యే రాందాస్ నాయక్లిప్రజలందరి సహకారంతో రాష్ట్రంలో కేసీఆర్ ను ఇంటికి పంపామని, ఇక కేంద్రంలోని మోదీని ఈ ఎన్నికల్లో గద్దె దించుదామని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ కే ఓటేయాలని కోరారు. మిట్టపల్లి రాఘవరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వెంకటకృష్ణ, కట్ల రంగారావు, కమర్తపు నాగేశ్వరరావు, సింగరాయపాలెం ఎంపీటీసీ కృష్ణార్జున రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయా బాయి, సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటాసేవ చేసే అవకాశం ఇవ్వండి

- నాన్న ఆశయ సాధనకు కృషి చేస్తా
- స్వగ్రామంలో ఓట్లు అభ్యర్థించిన వెలిచాల రాజేందర్ రావ్
- అడుగడుగునా అశేష నీరాజనాలు పలికిన గ్రామస్థులు
- పాల్గొన్న కాంగ్రెస్ పార్లమెంట్ ఎస్సీ విభాగం ఎన్నికల ఇంచార్జి వెన్న రాజమల్లయ్య



చొప్పదండి /కరీంనగర్,మే 11(అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గుండి గోపాల్ రావు పేటలో కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్రావు ప్రచారం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా తనను గెలిపిస్తే చివరి రక్తపు బొట్టు వరకు మీకు సేవ చేసి తరిస్తానని, గుండి గోపాల్ రావు పేట ప్రజలకు ఏం చేసిన తక్కువేనని పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని, నా తండ్రి జగపతిరావు ఆశయ సాధన కోసం కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.

శనివారం కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు స్వగ్రామమైన రామడుగు మండలంలోని గుండి గోపాల్ రావు పేటలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తోపాటు పలువురు రాష్ట్ర,జిల్లా,గ్రామస్థాయి నాయకులతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలతో మమేకమై ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్న తన నాన్న చెప్పిన మాటకు కట్టుబడి సేవ చేయడం వల్ల ఆ మాటను నిలబెట్టు కోవాలననే ఉద్దేశంతోనే పార్లమెంట్ ఎన్నికల బరిలోకి దిగినట్టు ఆయన వివరించారు. తనను గెలిపిస్తే ఎంపీగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను రాబట్టి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా తన సొంత నిధులకు పనులతోనూ ప్రజాప్రయోజకర పనులు చేయాలనే సంకల్పం ఉందన్నారు. ఏ విధమైన పనులు చేయాలనే విషయమే తనకు స్పష్టమైన అవగాహన ప్రణాళిక ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేయడం ద్వారా ఎంపీగా నాకు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. కరీంనగర్ పార్లమెంట్ ఎస్సీ విభాగం ఎన్నికల ఇంచార్జ్ వెన్న రాజ మల్లయ్య మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో దేశంలో విధ్వంసం జరిగిందని దళితులకు ముస్లింలకు క్రిస్టియన్లకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు బిజెపి మరొక అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను రద్దు పరుస్తామని తమ కనుకూలంగా ప్రజాస్వామ్య వ్యవస్థను రూపు దిద్దుకుంటామని చెప్పడం ఎంత భయానక పరిస్థితిని రాబోయే రోజుల్లో ఉండబోతుందో అని ప్రతి ఒక్కరూ గ్రహించి బిజెపిని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం విభిన్న సంస్కృతుల మేలవింపు భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఉన్నత్తమైతే బిజెపి హిందూ దేశంగా మార్చే కుట్రలు చేస్తోందని విమర్శించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇక్కడి ఇక్కడి బిజెపి అభ్యర్థి బండి సంజయ్ రాముడు పేరుతో ఓట్లు అడుగుతూ దేవుడిని రాజకీయాల్లోకి లాగుతున్నారని అభివృద్ధి ఏం చేశారో చెప్పకుండా దేవుని పేరుతో రాజకీయం చేయడం సిగ్గుచేటు అని అన్నారు.

# మీ సేవకుడిని కాపాడుకోండి...

- అందరివాడినైన రైతు బిడ్డను ఆశీర్వదించండి...
- రాజకియాలకతీతంగా ఆదరించండి..
- మళ్లీ పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- నా జీవితం జిల్లా ప్రజలతోనే ముడిపడి ఉంది..
- ఎంతో అభివృద్ధి.. సేవ చేశా ఆలోచించండి..
- మళ్లీ గెలిపిస్తే జిల్లా ప్రజల గొంతుకనవుతా...
- కాంగ్రెస్ కు ఓటేస్తే నిష్ఫలమే
- బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఓటర్లకు విన్నపం చేసిన ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర , మాజీ ఎమ్మెల్యే లు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు




ఖమ్మం /తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

ప్రజల లక్ష్యం ..ఆశయం నెరవేరాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో రైతు బిడ్డగా అందరివాడినైనా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ మూడోసారి పార్లమెంటు కు పంపాలని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా ఓటర్లను కోరారు .శనివారం ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా అన్ని నియోజక వర్గాల్లో అన్ని మండలాలు, గ్రామాలు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తన గెలుపు కోసం రాత్రి%శీ%బవళ్ళు కష్ట పడి పని చేశారని, వారందరికీ కృతజ్ఞతతో ఉంటానని చెప్పారు. ఈ జిల్లారైతుబిడ్డగా అందరివాడిగా అందరి ఆప్యాయతల మధ్య వారితో మమేకమై ఉంటూ

ప్రజలకు అండదండగా నిత్యం నిలిచిన తనను దండిగా దీవించి, మళ్లీ ఆశీర్వదించాలని నామ కోరారు. ప్రజలు మూడోసారి కూడా తనను పార్లమెంటుకు ఖచ్చితంగా పంపిస్తారనే నమ్మకం తనకు ఉందని తెలిపారు .వారి నమ్మకాన్ని నిలబెట్టుకొని పెట్టుకుంటూ మూడోసారి పార్లమెంట్ కి వెళ్లి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. ప్రజా సమస్యలపై జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా వినిపిస్తానని చెప్పారు .పార్టీలు ,కులాలు, మతాలకు అతీతంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న తనను కాపాడుకోవాల్సిన బాధ్యత ఖమ్మం జిల్లా ప్రజాలపైనే ఉందన్నారు.తెలంగాణ ప్రయోజనాలు , జిల్లా ప్రయోజనాలు కాపాడాలంటే తప్పనిసరిగా పార్లమెంట్లో బీఆర్ఎస్ ఎంపీలు ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు .రాజకీయాల్లోకి రాకముందు నుంచే తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి పెద్ద ఎత్తున సేవా కార్యక్ర మాలు చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునని అన్నారు. బడుగు , బలహీన వర్గాల ప్రజలకు అందుబాటు లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్నానని తెలిపారు. ఒకవైపు నామ ముత్తయ్య ట్రస్ట్ , బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ గా ట్రస్టీగా , మరోవైపు రాజకీయాల్లో పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానని చెప్పారు .ఖమ్మం జిల్లాలో 8 వేల కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారులు తీసుకొచ్చిన ఘనత తనకే దక్కుతుందని చెప్పారు .రెండుసార్లు గెలిపించి పార్లమెంట్ కు పంపితే కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న విభజన సమస్యల పైన,రైల్వే ప్రాజెక్టులు, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు ,రావాలసిన నిధులు పైన పోరాటం చేసి సాధించా నని చెప్పారు. దేశంలో ఏ ఎంపీ చేయని విధంగా ఖమ్మం జిల్లాలో ఒక లక్షా 55 వేల గ్యాస్ కనెక్షన్లు, 60 వేల ఇజ్జత్ రైల్వే పాసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ ఎంపీ కి దక్కని గుర్తింపు ఖమ్మం జిల్లా బిడ్డనైన తనకు దక్కిందని, పార్లమెంట్ కు ఎక్కువ శాతం రోజులు హాజరై , అధిక ప్రశ్నలు అడిగి, ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గుర్తింపు పొంది జిల్లా ఖ్యాతిని దేశంలో కీర్తింపజేశానని చెప్పారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల మనసు గెలుచుకున్న నామ నాగేశ్వరరావు ను మళ్లీ గెలిపించి, పార్లమెంట్ కు పంపి మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. నామను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు జిల్లా ఓటర్లు సంసిద్ధంగా ఉన్నారని , ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని అన్నారు .మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఎంతో చేశారని ,రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ సీటు ఉంటే దాన్ని కూడా ఖమ్మం జిల్లాకు చెందిన బీసీ బిడ్డకు ఇచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రజల లక్ష్యం నెరవేరాలంటే ఖచ్చితంగా మంచి మనిషి నామ నాగేశ్వరరావు ను మళ్లీ పార్లమెంటుకు పంపించాలని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే ప్రజా లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు నామ ప్రశ్నించే గొంతుక అని , ఆయన పార్లమెంట్ లోనే ఉండాలని , ఈ విషయం ప్రజలు గుర్తించి ఆలోచించి ఎన్నికల్లో నామ కు పట్టం కట్టాలని సండ్ర కోరారు .ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయా ల్లోకి వచ్చిన నామ నాగేశ్వ రావు పెద్ద ఎత్తున సేవ చేస్తున్నారని చెప్పారు. ఈ విషయం టీడీపీ శ్రేణులు గుర్తించి కాంగ్రెస్ కు ఓటు వేయకుండా నామా నాగేశ్వర రావు కారు గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియ జేయాలని కోరారు.

విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు ,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ,డి సి సి బి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం , పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, పార్టీ రఘునాధ పాలెం మండల అధ్యక్షుడు వీరూ నాయక్ , మైనారిటీ నాయకులు తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్ మిట్టపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం ..

నిర్వహించినజిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్

ఖమ్మం/తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి శాసనసభ్యురాలు, మట్టా రాగమయి, దయానంద్ ఆదేశానుసారంతో ఖమ్మం జిల్లా యువజన నాయకులు, అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి, రామ సహాయం రఘురామిరెడ్డి విజయం ఆకాంక్షిస్తూ... తల్లాడ మండలం, మిట్టపల్లి, నూతనకల్, గ్రామాలలో, కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలతో, హస్తం, మననేస్తం, అనే నినాదంతో రఘురాం రెడ్డిని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో, మిట్టపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ, నాయకులు, గణేశు ల,రవి, వెంకటయ్య, శ్రీనివాసరావు, కిన్నెర శ్రీను, గ్రామ కాంగ్రెస్ పార్టీ , నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జ్ఞాన సరస్వతి ఆలయంలో నర్మద పుష్కర జలాలతో అభిషేకం



భక్తులకు నర్మద జలాల పంపిణీ

చొప్పదండి/కరీంనగర్, మే 11 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో మధ్యప్రదేశ్ లోని ఏక లింగేశ్వర ఆలయం సమీపంలోని నర్మదా పుష్కర నది జలాలను తీసుకొని వచ్చి జ్ఞాన సరస్వతి మాతకు వేద పండితులు అభిషేకాలను నిర్వహించారు.

భక్తులు అమ్మవారి అభిషేకంలో పాలుపంచుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు జ్యోతిర్లింగాలను దర్శనం చేసుకుని పవిత్రమైన నర్మదా పుష్కర నది జలాలను తీసుకొని వచ్చి అమ్మవారి కి అభిషేకాలను నిర్వహించారు.పలువురు భక్తులు అమ్మవారి అభిషేకాలలో పాలుపంచుకొని అమ్మవారి కృపకు పాత్రులైనారు అనంతరం అతి ప్రాచీనమైన ప్రశస్థి కలిగిన శివకేశవ ఆలయంలో కూడా నర్మదా పుష్కర నది జలాలతో శివలింగానికి అభిషేకం నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు జనగామ రాఘవాచార్యులు శ్రీ భాష్యం నవీన్ కుమార్లు అభిషేకాలను నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి ఆలయంలో అభిషేకం నిర్వహించిన పవిత్రమైన పుష్కర నది జలాలను భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అందజేసి ఆశీర్వచనాలను అందజేశారు.

# వెంగన్న గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ

**అభ్యర్థి రఘురామరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం..**

ఖమ్మం/ తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

వెంగన్నపేట(గూడూరు) లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో నెల 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ వెంగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు దీవెల రామక్రిష్ణ నాయకత్వం లో గడపగడపకు వెళుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు (ఆరుగ్యారంటీలు)గురించి చెప్పటం జరిగింది కాంగ్రెస్ పార్టీ మెనిపోస్టో లో ఉన్న పథకాలు, గ్యారంటీలు అనగా ఆగష్టు నెలలో రైతు రుణ మాఫీ(2 లక్షలు) ఆటో డ్రైవర్ లకి భరోసా (సం" 12000) గురించి ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో గ్రామ శాఖ ఉప అధ్యక్షులు దొడ్డా నరసింహ రావు,కార్యదర్శి అనుమోలు వేంకటేశ్వర రావు (ఏవిఆర్) ,కోశాధికారి తోండపు అప్పారావు, మండల నాయకులు ఎక్కిరాల సుదర్శన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొండపు భద్రయ్య, వడ్డే రామారావు, తో%శీ%డ పు హనుమంతు రావు, అనుమోలు శ్రీనివాసరావు, సుబ్బా రావు, అనుమోలు నరసింహ రావు ( ఆర్.ఎం.పి), కొమ్మినేని శ్రీనవాసరావు, తోండపు రామారావు, దొడ్డా శ్రీను, తెనాలి రాము,దారెల్లి ఆనంద రావు, ఎక్కిరాల శ్రీను , ఎక్కిరాల సురేష్, దేవ స్వామి,ఎక్కిరాల కుటుంబ రావు, ఎక్కిరాల రాజారావు, ద్రైత ప్రభాకర్, సిపిఐ, ఎంఎల్ పార్టీ నాయకులు గండమాల ఆనంద రావు భండారి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి..-మంత్రి పొన్నం ప్రభాకర్..



హుస్నాబాద్ /సిద్దిపేట మే 11(అక్షరం న్యూస్ )

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేంద్ర రావును అధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు.అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తంపార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఉన్న పెన్షన్లు రూ.4 వేలకు పెంపు, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని అన్నారు.నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు భూ సేకరణ జిల్లా అధికారులతో పూర్తిగా చర్చించామన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తాం అని తెలియజేశారు. విద్యార్థులకు మెడికల్ కాలేజ్ ను మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. అధికారులతో ప్రతిపాదించి మెడికల్ కాలేజీ స్థల సేకరణ చేపట్టాలని ఆదేశించారు. బిజెపి మతపరమైన లబ్ధి పొందాలని, విద్వేషాల ద్వారా గెలవాలని చూస్తుంది.మత పరమైన అంశాలను ప్రేరేపించడం ద్వారా గెలవాలని చూస్తున్నారు. బండి సంజయ్, వినోద్ కుమార్లు ఈ నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని అన్నారు.బండి సంజయ్ ఎప్పుడైనా ప్రజలకు అందుబాటులో ఉన్నారా ? సమస్యలు పరిష్కరించారా ? ఈ నియోజకవర్గానికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు.పైకి జై శ్రీరామ్ లోలోపల రిజర్వేషన్లకు రాం రాం అంటుంది బీజేపీ. మతం, విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాలని బండి సంజయ్ చూస్తున్నారు.తల్లిని నిందించి మాట్లాడిన క్రమంలో వెదవ అంటే ఆ మాటను వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు అనివక్రీకరిస్తున్నారన్నారు. ఐదు సంవత్సరాలుగా పనిచేసిన బండి సంజయ్ ప్రజలకు ఏం చేశాడో చెప్పాలన్నారు. బండి సంజయ్ కి ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూర్చాలంటే కరీంనగర్ ఎంపీ వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# దళిత క్రైస్తవుల దండోరా మద్దతు కాంగ్రెస్ పార్టీకే: డాక్టర్ పెరుమాండ్ల రామ కృష్ణ



హనుమకొండ జిల్లా /ప్రెస్ క్లబ్ /అక్షరం న్యూస్ : హనుమకొండ లో గల ప్రెస్ క్లబ్ లో పాల్గొన్న ముఖ్య అతిథిగా హాజరైన దళిత క్రైస్తవ దండోరా జాతీయ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ హన్మకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ, సెంట్రల్ పాల్ ఆనంద్, బోడ డిన్న, ప్రెస్ క్లబ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి మాదిగ క్రైస్తవుల మీద ఈ ఎలక్షన్ల ముందు చూపిస్తున్న ప్రేమ ఎందుకోసమని ఎందుకు కపట ప్రేమలు దాదాపు గత పది సంవత్సరాలుగా చూపించని ప్రేమ ఈ ఎలక్షన్ల ముందు ఈ మూడు నెలల ముందు నుంచి ఎలలేని ప్రేమ చూపిస్తూ దళితులకూ దగ్గర అవ్వాలని ఎందుకు చూస్తున్నారు మందకృష్ణ మాదిగ గారిని సూటిగా ప్రశ్నిస్తున్న బిజెపి పార్టీ మిమ్మల్ని మభ్యపెట్టిందా మీరు ఒక ఎంపీ కాదు ఒక ఎమ్మెల్యే కాదు ఒక అధికార ప్రతినిధి కూడా కాదు వరంగల్ అభివృద్ధి చేయడం బాధ్యత నేను తీసుకుంటాను అని చెప్పటం భావ్యం కాదని దళిత క్రైస్తవుల గురించి మీరు మాట్లాడుతుంటే, వరంగల్ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను వరంగల్ లో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు ఓటు ఎందుకయ్యాలో చెప్పండి మందకృష్ణ మాదిగ వర్ధన్నపేట నియోజకవర్గంలో భూములు కబ్జా పెట్టినందుకు పేద ప్రజలను పీడించి వారి దగ్గర భూములు లాక్కున్నందుకా రైతులను కొట్టించి భయభ్రాంతులకు గురి చేసినందుకు ఓటు వేయాలా చెప్పండి వరంగల్లో రమేష్ కి ఓటేస్తే ప్రజలారా వర్ధన్నపేట నియోజకవర్గాం లోని రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములు రైతులని భయభ్రాంతులకు గురిచేసి భూములక్కున్నాడు. వర్ధన్నపేట నియోజకవర్గంలో రమేష్ కున్న పేరు భూ బకాసురుడు అనే నామకరణ కూడా వర్ధన్నపేట నియోజకవర్గం చేశారు ఇలాంటి వ్యక్తిని గెలిపిస్తే వరంగల్ లో నిరుపేదలు రైతులు వ్యవసాయం చేసుకోవడానికి నిరుపేదలు ఉండడానికి స్థలాలు లేకుండా చేసి వరంగల్ మొత్తాన్ని అమ్మి వరంగల్ భూ బకాసురుడు అవుతాడు ఆలోచన చేయండి బిజెపి పార్టీ మతాలను కులాలను రెచ్చగొడుతూ ఈనాడు భారత రాజ్యాంగాన్ని మారుస్తా అంటుంది రిజర్వేషన్లు తీసేస్తా అంటుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు రిజర్వేషన్లు ఎత్తేస్తా అంటూ అందరూ సమానమే అంటూ ఈ ఎలక్షన్ల ముందు ప్రచారం చేయడం బిజెపి పార్టీ తగదని రామకృష్ణ చెప్పుకొచ్చారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి శ్రీ కడియం కావ్య చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కానీ విని ఎరుగని రీతిలో మెజారిటీ తీసుకురావాలని వరంగల్ ప్రజలను కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేసే దిశగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త అడుగులు వేయాలని మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మొత్తం 17 స్థానాలకు 15 స్థానాలు గెలిపించుకునే దిశగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడాలని ప్రచారానికి సమయం మనకు లేదు ఇదే ప్రచారానికి ఈ రోజు ఆఖరి రోజు అని పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్ధాల కోరు పార్టీ,తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి అటుకెక్కినంది

వరంగల్ జిల్లా /లక్ష్మి పురం /అక్షరం న్యూస్ :

వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు ఆకాంక్షిస్తూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని లక్ష్మీపూర్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు జన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ. మాట్లాడుతూ.వరంగల్ మూడో దశ పోలింగ్. తర్వాత బీజేపీ జోరు మీద ఉన్నది. బీజేపీ గెలుపు ఖాయమైంది. మూడు దశల్లో కలిపి కాంగ్రెస్ గెలిచే సీట్లు కనిపించడం లేదు. అందుకే ఆ పార్టీ ఇప్పుడు గెలిచే సీట్లను భూతద్దం పెట్టి చూసుకుంటున్నది. నాలుగో దశ తర్వాత మైక్రో స్కోప్ పెట్టుకుని చూడాల్సి ఉంటుంది. మా కర్మ భూమి అహ్మదాబాద్ లోనూ ఇక్కడి భద్రకాళీ మాత ఉంటుంది.మాకు వరంగల్ చాలా ముఖ్యమైనది. 40 ఏండ్ల క్రితమే బీజేపీ వరంగల్ సీటు గెలిచింది. ఎప్పుడు కష్టం వచ్చినా బీజేపీకి అండగా ఉంటున్నది.దేశాన్ని ఇప్పుడు తప్పుడు వాళ్ళ చేతిలో పెట్టవద్దు.వికసిత్ భారత్, వికసిత్ తెలంగాణ... ప్రపంచంలో భారత్ ఇప్పుడు నెంబర్ వన్, పిల్లల ఉజ్వల్ భవిష్యత్ కోసం అప్ కి బార్ బీజేపీ సర్కారు.10 ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు... పెద్ద నగరాల్లో బాంబు పేలుళ్లు, పెద్ద కుంభకోణాలు ఉండేవి.ఇప్పుడు ఇండియా కూటమి వస్తే ఇదేండ్లు ఒక్కో ఏడాది ఒక్కో పీఎం ఉంటారు.ఇండియా కూటమి కాదు అది. దేశాన్ని బలాత్కార్ కూటమి. ఏడాదికి ఒక పీఎం ఉంటారు. ఆ కూటమిలోని ఒక్కో పార్టీకి ఒక్కో ప్రధానమంత్రి ఉన్నారు.కాంగ్రెస్ అబద్ధాల కోరు. సోనియా పుట్టినరోజు రుణమాఫీ చేస్తామని చెపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ హామీ నెరవేర్చలేదు. లోక్ సభ ఎన్నికల కోసం మళ్ళీ మోసం చేస్తున్నారు. ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారు. ఇప్పుడు రాజన్న పేరు మీద ఒట్టు పెట్టారు. సనాతన ధర్మంను తిట్టేవాళ్ళు... దేవునిపై ఒట్టు వేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ అమరవీరులకు పెన్షన్, 250 గజాల జాగా, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పింది. ఒక్క హామీని నెరవేర్చలేదు. పైగా కరెంటు కోతలు పెరిగాయి. కాంగ్రెస్ నమ్మక ద్రోహ పార్టీ.కాంగ్రెస్ వచ్చినంక తెలంగాణ అభివృద్ధి ఆగింది. ఖజానా ఖాళీ అయ్యింది. ఈ డబ్బులు ఏమవుతున్నాయి. %==% టాక్స్... హైదరాబాద్, ఢిల్లీ చెరో భాగం వెళ్తున్నది. కాంగ్రెస్ కు తెలంగాణ %ూవీ% లాగా అయ్యింది. బిజేపీ వచ్చినంక బ్లాక్ మనీ, అవినీతి



మనీ బయటికి తెస్తుంటే... అవినీతిపరులు మోదీని తిడుతున్నారు.అంబెద్కర్... మత రిజర్వేషన్లు ఇవ్వొద్దని చెప్పారు. కాంగ్రెస్ కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చారు. దేశం మొత్తం అలాగే చేస్తారు. ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణను కాంగ్రెస్ మోసం చేసింది. నేను ఇచ్చిన మాట పూర్తి చేస్తాను. కాంగ్రెస్ ఎస్సే, ఎస్టీల యువత ముందుకు వస్తే పెత్తందారులకు ఇబ్బంది అని చూస్తున్నది. బీఆర్ఎస్ దళిత సీఎం కాలేదు. దళితబంధు ఇయ్యలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసి ముస్లింలను బుజ్జగించింది.బీజేపీ రామ్ నాథ్ కొవింద్, ద్రౌపది ముర్ములను రాష్ట్రపతి చేసిన సంస్కృతి మాది. కాంగ్రెస్ ఇద్దరిని వ్యతిరేకించింది. ఓడగొట్టాల్ని చూసింది.శరీరం రంగును చూసి కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఇక్కడి రాజకీయ యువరాజు మార్గదర్శి నల్ల రంగు ఉన్నారు ఓడించాలని అమెరికాలోని యువరాజు సలహాదారు చెప్పారు.దేశ రాకుమారుడిపై నాకు కోపం వస్తున్నది. చర్మరంగు ఆధారంగా రాకూమారుడి ఫిలాసఫర్ చర్మం రంగును ఆధారంగా



తిట్టారు. నన్ను తిట్టినా ఫర్వాలేదు. ఇలా చేస్తే అవమానిస్తే మోదీ సహించడు.కాంగ్రెస్ పాలన వైఫల్యాలను తెలంగాణ రైతులు భరించాల్సి వస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం.బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నది.బిజెపి రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నది. తెలంగాణ లోని 40 లక్షల మంది రైతులకు పిఎంకెఎస్వై ఇస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నది.

%వఞ్ టఅశ్రీవ జ్ఞుథీని% మంజూరు చేశాము. లోక్ సభ ఎన్నికల్లో మీ ఓటు తెలంగాణకు నష్టం చేసే వారికి వెయ్యొద్దు. దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్న బీజేపీని గెలిపించాలి.అనంతరం బిజెపి ఎంపి అభ్యర్థి అరూరి రమేష్ మాట్లాడుతూ.నేను ఎంపిగా గెలిచిన అనంతరం వరంగల్ మహా నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరుకు కృషి చేస్తాను.మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ.కాజీపేట్ రైల్వే స్టేషన్ డివిజన్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తాను.వాణిజ్య పంటలు అయినా పత్తి, మిర్చి, పసుపు మరియు ఉద్యాన వనాల అభివృద్ధికై వస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటు.భూపాలపల్లి – పరకాలకు రైల్వే లైన్ అనుసంధానం.శాయంపేట, సంగెం, రఘునాథపల్లి ప్రాంతాల్లో రైల్వే బ్రిడ్జిల నిర్మాణం.వరంగల్ – హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు.%శ్రీ×వీ% ఏర్పాటు,సమ్మక్క, సారాలమ్మ జాతరకు జాతీయ హోదాకు,కాకతీయ కళా సంపదకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం కోసం కృషి చేస్తాను.మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది మనమే.. ఇక్కడ గెలిచేది అరూరి రమేష్ కషాయ జెండా..నన్ను ఆశీర్వదించడం కొరకు స్వయానా ప్రధాన మంత్రి గారు రావడం చాలా సంతోషంగా ఉంది.అంతే కాకుండా సభ ప్రాంగణం చుట్టూ కొన్ని కిలోమీటర్ల దూరం జనంతో నిండిపోయింది.ఈ ఓరుగల్లు జన జాతర చూసి కాంగ్రెస్ నాయకులా వెన్నులో వణుకు పుట్టింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు ప్రజలు పసిగట్టారు.ఓటుతో కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.మే 13 వ జరిగే పోలింగ్ లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి.అని అన్నాడు. ఈ కార్యక్రమం లో దేశ, రాష్ట్రల నాయకులు జిల్లా నాయకులు ప్రజల తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

హుస్నాబాద్ /సిద్దిపేట మే 11(అక్షరం న్యూస్ )
బండి సంజయ్ ని అధిక మెజారిటీ గెలిపించుకోవాలని మాజీ మంత్రివర్యులు ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ లోక్ సభ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కి మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గంలో బైక్ ర్యాలీలో మాజీ మంత్రివర్యులు ఇనుగాల పెద్దిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో పటిష్టమైన ఆర్థిక వ్యవస్థగా మన దేశం ముందు ఉండాలంటే మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని మన అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీతో మోడీకి మద్దతుగా పార్లమెంటుకు పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.కరోనా లాంటి వ్యాధిని ఎదుర్కోవడంలో అభివృద్ధిని చెందిన దేశాలకు కూడా సాధ్యం కాని పనిని తన సమర్థతతో ఎదుర్కొని దేశ ప్రజలకు భరోసాను కల్పించిన భాజపా పార్టీకి ఓటు వేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సైతం తమ ప్రధాన మంత్రి అభ్యర్థిత్వాన్ని ప్రజలకు చెప్పలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నారు. అంటే అలాంటి పార్టీకి ఓటు వేస్తే ప్రయోజనం లేదని కాశ్మీర్ సమస్యను మొదలుకొని భవ్య రామ మందిరం నిర్మాణం ట్రిపుల్ తలాక్ వంటి చట్టాలను తీసుకువచ్చిన మోడీ కి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ప్రతి సమస్య పైన స్పందించే ఏకైక బలహీన వర్గాల బిడ్డ అనేక కేసులను ఎదుర్కొని సూట్ కేస్ రాజకీయాలను తట్టుకొని



మన ముందు అభ్యర్థిగా ఉన్న బండి సంజయ్ కుమార్ ని గెలిపించాలని అత్యధిక మెజారిటీని అందించాలని హుస్నాబాద్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అసెంబ్లీ కన్వినర్ గుర్రాల లక్ష్మారెడ్డి, స్టేట్ కౌన్సిల్మెంబెర్ తిరుమల, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మగాని సతీష్, మహిళా మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి తోట స్వరూప,హుస్నాబాద్ పట్టణఅధ్యక్షులు %డ%కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ రూరల్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అక్కన్నపేట అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి, కోహెడ అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, చిగురుమామిడి అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్, భీమదేవరపల్లి అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, ఎలుకతుర్తి అధ్యక్షులు కుడితాడి చిరంజీవి అసెంబ్లీ కో కన్వినర్ వేణుగోపాల్ రావు,టౌన్ ప్రధానకార్యదర్శులు చందు, లక్ష్మణ్, సీనియర్ నాయకులు కొత్తపల్లి అశోక్, చిట్టి గోపాల్ రెడ్డి, బత్తుల శంకర్ బాబు, వీరచారి,గుత్తికొండ విద్యాసాగర్, పోలోజు రాజేందర్, వేల్పుల నాగార్జున, తోట సమయ్య, విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకురుమ యాదవుల సమగ్ర అభివృద్ధికి రామ సహాయం

**రఘురాం రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలి ...**

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మ రోశయ్య, సిపిఐ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సిపిఎం తుషాకుల లింగయ్య హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి**

ఖమ్మం/తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా కురుమ యాదవ సమగ్రాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మనందరి ఆపద్బాంధవుడు పొంగులేటి శీనన్న వియ్యంకుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని హస్తం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం పొంగులేటి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మల్లి బాబు యాదవ్ అధ్యక్షతన రఘురాం రెడ్డి గెలుపు కొరకు నిర్వహించిన ఖమ్మం జిల్లా యాదవ సంఘం సమావేశంలో జిల్లా నలుమూలల నుండి కురుమ యాదవ సంఘం ప్రతినిధులు, గుమ్మ రోశయ్య, వామపక్షాల ప్రతినిధులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు తుషాకుల లింగయ్య, గూడె భద్రయ్య, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కురుమ యాదవుల్ని గుర్తించిదని, గొర్రెల సంఘాలుగా ఏర్పాటు చేసి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బంది తో కేంద్రం నుండి ఎన్సీడీసీ నిధులను తెప్పించి
అన్ని బిసి కులాల కంటే ప్రత్యేక గుర్తింపును కాంగ్రెస్ పార్టీ కల్పించిందని, ఇతర బీసీ కులాల వృత్తులే కాకుండా ఉచిత విద్యుత్ తో వ్యవసాయం, రైతు రుణమాఫీ, 60 సంవత్సరం ప్రతి ఒక్కరికి పెన్షన్, విద్యార్థులకు ఫీజు



రియంబర్స్మెంట్, వైద్యపరంగా 108 ఆరోగ్యశ్రీ, భూముల రేట్లు పెరిగి రియల్ ఎస్టేట్ లాంటి
అన్ని రంగాలుకాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగాయని, వివరించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కురుమ యాదవులను నమ్మించి డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహంతో మోసం చేసిందని, బిసి బంధు ద్వారా బీసీలను దళిత బందు ద్వారా దళితులను ఇప్పటివరకు హామీలుఇవ్వడం తప్ప బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కుటుంబ పాలనతో దోచుకుని అప్పుల తెలంగాణగా కెసిఆర్ చేశారని విమర్శించారు.ఇకపోతే మనందరి దైవమైన శ్రీరాముడి పేరు చెప్పుకొని, హిందూ మతాన్ని అడ్డుపెట్టుకుని ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక రాజ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడే మన భారతదేశాన్ని ముక్కలు చెక్కలుగా, చేసి, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం హయాంలో దేశ సంపదను కొంతమంది స్వార్థం కోసం వారి చేతిలో పెట్టి, ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గ్యాస్ డీజిల్ పెట్రోల్, ప్రజల నిత్యవసర వస్తువులు లాంటి వాటికి ధరలు పెంచడం జరిగిందని, జీఎస్టీ పేరుతో అధిక పన్నులు వసూలు చేయడం జరిగిందని ఎలాంటి అభివృద్ధి జరగలేదని, బిజెపి బి ఆర్ ఎస్ రెండు ఒకటేనని విమర్శించారు, గతంలో రాజకీయంగా ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా దేశం అభివృద్ధికోసం కాంగ్రెస్ కమ్యూనిస్టులు కృషి చేశారని ఆనాటి రోజులు మళ్లీ రావాలంటే
కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించడానికి మనమంతా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణ,ఎనుముల రాము,మూడు ముంతల గంగరాజు, చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కాసు మల్లేష్ మంద నాగేశ్వరరావు మల్లాది గోపి, పల్లెబోయిన శ్రీనివాస్ వాకదాని కన్నయ్య, , దుబాకుల వెంకటేశ్వర్లు,సత్తి వెంకన్న, కాలసాని నర్సింహారావు,బాతుల సుధాకర్,భరిగల ఉపేందర్,దొడ్డి సాంబయ్య, జోనబోయిన పాపయ్య,వెన్నవెల్లి వీరయ్య, వెన్నవెల్లి రాములు,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు విలువ తెలియజేస్తు విన్నూత కార్యక్రమం చేపట్టిన ఓ ప్రైవేట్ "డాక్టర్"

**-ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఉచిత వైద్యం**


**-వేలిపై సిరా ముద్ర చూపించాలి**

**-మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాని డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్**

రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 11 (అక్షరం న్యూస్): ఓటు హక్కు విలువ తెలియజేస్తూ విన్నూత కార్యక్రమం చేపట్టిన ఓ ప్రైవేట్ డాక్టర్.. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండ్ మల్లారం రోడ్డు కు చెందిన మాతృశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యజమాని డాక్టర్ సంతోష్ కుమార్ ఎంబీబీఎస్ యం.డి జనరల్ మెడిసిన్ జనరల్ ఫిజీషియన్ డయాబెటాలజిస్ట్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఈనెల 13 నుండి 20 తేదీ వరకు ఉచిత వైద్యం అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరముల పైబడిన యువతి, యువకులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఉచిత వైద్యం అందజేస్తామని వేలిపై సిరా ముద్ర చూపించాలని అన్నారు. ఈ విన్నుత కార్యక్రమానికి యావత్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక..



ఖమ్మం/ వైరా మే 11 (అక్షరంన్యూస్)
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ నాయకత్వంలో భారీగా బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో రిన కారేపల్లి మండలం కొత్త కమలాపురం నాయకులు కారేపల్లి మండలం లో బిఆర్ఎస్ నుండి కొత్త కమలాపురం సర్పంచ్ నలుగురు వార్డ్ మెంబెర్స్, ఎన్ ఆర్ ఐ లు బీఆర్ ఎస్ గ్రామ శాఖ నాయకలు కాంగ్రెస్ పార్టీలోకి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మూడు రోజుల్లో జరగబోయే పార్లమెంటు ఎలక్షన్ లో రామసహాయ రఘురాంరెడ్డి ని ఎంపీ ఎలక్షన్లలో గెలిపించి పార్లమెంటుకు పంపించి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయుటకు మనమందరం ఈ 3 రోజులు కష్టపడి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కొత్త కమలాపురం గ్రామ శాఖ అధ్యక్షులు గమిది నర్సింహారావు, సీనియర్ నాయకులు వడ్డె అనంతయ్య, వడ్డె కోటేశ్వరరావు, నాగండ్ల బాబు, ఆవుల వెంకన్న, బిందె రమేష్ , యూత్ నాయకులు వడ్డె సంపత్, రేపాల సతీష్, వడ్డె ఉదయ్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## బి ఎస్ పి మండల అధ్యక్షుడు టిఆర్ఎస్ గూటికి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట మే/11 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండల బి ఆర్ఎస్ పార్టీ.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి స్థానిక సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు.ఆధ్వర్యంలో మండల బహుజన సమాజ్ పార్టీ బి.ఎస్.పి మాజీ మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి మరియు 20 మందితో చేరారు ఈ కార్యక్రమంలో టెస్కప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు.టిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ.గంభీరావుపేట టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్. ఎగదండి స్వామి.టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నామాను భారీ మెజారిటీతో గెలిపించాలి

**వైరా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదూరి ప్రేమ్**



ఖమ్మం / వైరా మే 11 (అక్షరంన్యూస్)
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఖమ్మం ముద్దుబిడ్డ నామ నాగేశ్వరావు ని భారీ మెజారిటీతో గెలిపించాలలి వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు నాయకులు ఆదూరి ప్రేమ్ కుమార్ అన్నారు. వైరా మున్సిపాలిటీ 14 అవార్డులో గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని ఆయన కోరారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,కరెంటు రైతుబంధు, రైతు బీమా, బీసీ మరియు అన్నగారిన ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ , ఈ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేసే విధంగా ఆయన ఎంతో శ్రమించారు, అలాంటి పార్టీలో నామ నాగేశ్వరరావు గత రెండుసార్లుగా ఎంపీగా ఈ జిల్లా ప్రజలు ఆదరించారు, ఖమ్మం జిల్లాకి నామ ఎనలేని సేవ చేశారు, అలాంటి వ్యక్తి ని గెలిపించుకోవడం మన బాధ్యత, నామా ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కారు దిగి కాంగ్రెస్‌లోకి...



కరీంనగర్, తిమ్మాపూర్ మే 11 (అక్షరం న్యూస్)
పార్లమెంట్ ఎన్నికల సమయంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ సంఘ ఉపాధ్యక్షులు దయ్యాల రాజ్ కుమార్, పొనగంటి సదానందం శనివారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై చేరుతున్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయాన్ని ఆకర్షిస్తూ ఎన్నికల ప్రచార లో పాల్గొన్న డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ఎన్నికల ప్రచార చివరి రోజున గద్వాల్, అలంపూర్, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఏఐసీసీ సెక్రటరీ రాహుల్ గాంధీ పార్లమెంట్ ఇంచార్జ్ పివి మోహన్ కురువ, మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , డాక్టర్ మల్లు రవి వారితో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాలలోటీ పీ సి సి అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## నూతన చర్చి నిర్మాణానికి రూ"
## "2,00,116/- ఆర్థిక సహాయం..

### ఘనంగా సన్మానించిన బిషప్,ఫాదర్స్,గ్రామ పెద్దలు..





ఖమ్మం/తల్లాడ మే11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పునీత చిన్న తేరేజమ్మ దేవాలయ నిర్మాణానికి ఎక్కిరాల ప్రసాదు,వెంకట నర్సమ్మ ఇన్ఫ్రా కంపెనీ అధినేత ఎక్కిరాల బజార్ 2,00,116 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విశ్వాసతకు,నా కృప అతనికి తోడైయుండును..నా నామమును బట్టి అతని కొమ్ము హెచ్చించబడును" అని బైబిల్లో ప్రభు చెప్పిన మాట తన నిజ జీవితంలో జరిగిందని"నిషేధించబడిన ఒక రాయి మూలకు తలరాయి అయినట్లు"తన జీవితాన్ని మార్చిన ఘనత ఆయనకే చెల్లునని అన్నారు.తాను పుట్టిన గ్రామంలో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి పేరు మీద నూతన చర్చి నిర్మాణంలో తాను కూడా భాగస్వామిని అవటం ఎంతో ఆనందదాయక విషయమని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బిషప్ ఆఫ్ ఖమ్మం డి.డి. సగలి ప్రకాష్,చర్చి ప్రొవిన్సియల్ సుపిరియర్ హైదరాబాద్కు

చెందిన పసల జోజప్ప,చర్చి విచారణ గురువు రెవ.పా" సిహెచ్ కిరణ్ కుమార్,గ్రామ పెద్దలు అందరూ కలిసి ఎక్కిరాల బజార్ ను ఘనంగా సన్మానించారు.

## జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



ఖమ్మం/ తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. శనివారం బిల్లుపాడులోని స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఇటీవల జక్కంపూడి అనారోగ్యానికి గురికావడంతో వైద్య సేవలు అనంతరం ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి క్షుణ్ణంగా వాటికి సంబంధించిన రిపోర్టులను పరిశీలించారు. అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని అక్కడికి వచ్చిన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, మండల అధ్యక్షులు కాపా సుధాకర్, దీవెల కృష్ణయ్య, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, దీవెల బాబు, దిరిశాల సత్యనారాయణ, సామినేని రామ అప్పారావు, తదితరులు ఉన్నారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకి కమలం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని...





### బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో

### తల్లాడ మండలంలో భారీ బైక్ ర్యాలీ..

ఖమ్మం/తల్లాడ మే 11 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపును కాంక్షిస్తూ శనివారం తల్లాడ మండలంలో ఎన్డీఏ మిత్రపక్షాలైన భాజపా తెలుగుదేశం జనసేన ఎంఆర్పియస్ కలిసి మండలంలో భారీ స్థాయిలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు .ఈ సైకిల్ ర్యాలీ మండలంలోని తల్లాడ మల్లారం బాలంపేట అన్నారుగూడెం బిల్లుపాడు రామచంద్రాపురం వెంకన్నపేట నూతనకల్ మిట్టపల్లి రామానుజారం మొద్దునూరు రంగాపురం కలకుడెం కూర్నవల్లి కేశవాపురం వెంకటాపురం పినపాక మంగాపురం నారాయణపురం గ్రామాల్లో నిర్వహించారు. భాజాపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కి ఓటు వేయాలని వారి గుర్తు నాలుగో నెంబర్ కనుమ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రారంభ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమలం వికసించటం ఖాయమైందని రేపు జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కూడా నాలుగో నెంబర్ గుర్తు అయిన వినోద రావు కి ఓటు వేసి ఖమ్మం జిల్లాలో ఖమ్మం పార్లమెంటుని మోడీ కి బహుమతిగా పంపాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మూడోసారి ప్రధాని కావడం ఖాయం అయిందని విపక్షాలు దానిని జీర్ణించుకోలేక భాజాపాపై విషం చిమ్ముతున్నారని అన్నారు ప్రజలు విజ్ఞులైనటువంటి వారు కనుక దానిని త్రోసిపుచ్చి ప్రజలంతా కూడా భాజాపా వైపు నరేంద్ర మోడీ అభివృద్ధి వైపు చూస్తున్నారు అభివృద్ధి చెందుతున్న తరుణంలో మరల మోడీ రావాలని ఇంకా అభివృద్ధి చెందాలంటే మరలా మోడీ ప్రధాని కావాలని ప్రజలు ముక్తకంఠంతో తెలుపుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు కనుక మన వ్యక్తులైనటువంటి తల్లాడ మండల ప్రజలందరూ కూడా రేపు జరిగే ఎన్నికల్లో భాజాప అభ్యర్థి నరేంద్ర మోడీ యువ సైనికుడైనటువంటి తాండ వినోద రావు కి మీ పవిత్రమైనటువంటి ఓటును నాలుగో నెంబర్ బటన్ పై వేసి వినోద్ రావు ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు తో పాటుగా సత్తుపల్లి



నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లానాగులు జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్ ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు కార్యదర్శి రాయల రమేష్ తొండపు మధుసూదనరావు నాయకులు చౌడ నాగేశ్వరరావు, వేముల వెంకటనారాయణ,

చల్లా కిరణ్ తమ్మిశెట్టి కృష్ణ, చల్లా వెంకటి, పెరిక కిరణ్, ఎల్లంకి సుధాకర్, సంగీతం సాయి, చందు, తెలుగుదేశం నాయకులు నున్న రామారావు ఎమ్మార్పిఎస్ నాయకులు డి. వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు దినేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలందరూ ప్రధాని మోదీని కోరుకుంటున్నారు. : కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే11 / అక్షరం న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని జిమిక్కులు చేసినా బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే కేవలం కొండ విశ్వేశ్వర్ రెడ్డి తోనే సాధ్యమన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పదేళ్ళ బీఆర్ఎస్పై ఉన్న కోపం కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో బెనిఫిట్ అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా కొన్నిరోజుల్లోనే ప్రజావిశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. బిజెపి హయాంలో భారతదేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా ఖమ్మం పార్లమెంటు పరిధి కూడ అదేవిధంగా అభివృద్ధి కావాలంటే పార్టీ ని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాల ద్వారా నిధులు ఇస్తుంది. కానీ వాటిని తీసుకువచ్చే వారు లేరన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ పార్టీలకి అవకాశం ఇచ్చారని, ఈసారి బీజేపీకి ఇవ్వాలని కోరారు. భారతదేశంలో ఎటువంటి సంక్షోభం వచ్చినా ప్రధాన మంత్రి మోడీ వెనక్కి తగ్గేది లేదని సరిహద్దుల్లో సైతం శత్రువులను గడ గడ లాడించారని, కరోనా సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ లేదని కాంగ్రెస్ వారికి సైతం ఉచితంగా కరోనా కట్టడి వ్యాక్సిన్ అందించినట్లు గుర్తు చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

# సతికిలబడ్డ బిఆర్ఎస్ ఫుల్ జోష్ మీద ఉన్న కాంగ్రెస్

ఓదెల/ పెద్దపల్లి మే 11(అక్షరం న్యూస్) ఓదెల మండలంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అనేక సంక్షేమ పథకాలు పెట్టి నామని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రచారానికి నోస్కోలేకపోతున్నాయి మండల్ లో ఉన్న నాయకులు పూర్తిగా ప్రజల ముందుకు వెళ్లాలంటే జంపుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు మాజీ ఎమ్మెల్యే వచ్చినప్పుడు హడావుడి చేసే నాయకులు తర్వాత పూర్తిగా కనుమరుగా అయిపోతున్నారు ? ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేయమని అడిగే నాథుడే మండల కరువైందని పలువురు చర్చించుకుంటున్నారు అధికారంలో ఉన్నప్పుడు అనేక పదవులు అనుభవించి మండలంలో మేమే రాజులమని తిరిగే కొందరు నాయకులు పూర్తిగా కనుమరుగవ్వడం పార్టీకి మింగుడు పడటం లేదు. నాయకుల వచ్చినప్పుడు 10000 మెజార్టీ 15000 మెజార్టీ సాధిస్తామని మండల నాయకులు గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో కనబడడం లేదని పలువురు విమర్శిస్తున్నారు కేవలం సోషల్ మీడియా సెల్లులకే పరిమితమై ఆహా ఊహ అంటున్నారు తప్ప బయటకి వచ్చి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఏ ఒక్కరు కూడా ప్రచారం చేయలేకపోతున్నారని పలువురు పెదవి విరుస్తున్నారు? దీనికి అంతటికి ఒకటే కారణం అధికారం ఏ పక్కన ఉంటే ఆ పక్కకు ఆలిపోవడమే వీరి నైజం వీరికి అభివృద్ధి అవసరం లేదు సంక్షేమ పథకాలు అవసరం లేదు పరువు ప్రతిష్ట అవసరం లేదు ఎన్ని పార్టీలైనా తిరగచ్చు ఎవరితోటైనా పోవచ్చు అనే ఒక దుర్మార్గపు ఆలోచనతోటి కార్యకర్తలు నాయకులు ప్రజల్లో తీవ్రంగా చర్చ జరుగుతుంది ఇక కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చింది వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ కి దక్కింది అదేవిధంగా వారు వచ్చిన తర్వాత మూడు నెలలకే పార్లమెంట్ ఎన్నికలు రాగానే కాంగ్రెస్ పార్టీలకు టిఆర్ఎస్ పార్టీ నుండి వలసలు కొక్క కోలాలుగా చేరుతున్నారు ! అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇదే అదునుగా చూసి బిఆర్ఎస్ పార్టీని పూర్తిగా కాలి చేయాలని కంకణం కట్టుకున్నట్టు కనబడుతుంద? అనేక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నిండిపోయి ఏ దిక్కు ప్రయాణిస్తుందో పరిస్థితిలో ఏ విధంగా ఉంటాయో నని మండల ప్రజలు మేధావులు అనేక సందేహాలు వ్యక్తం చేస్తూ పలువురు చర్చించుకుంటున్నారు చివరికి పరిస్థితులు ఎక్కడ దాకా తీసుకెళ్తాయో అర్థం కావడంలేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు బసవతల జ్ఞానేంద్ర చారి

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 11 అక్షరం న్యూస్:పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,? మాజీ జెడ్పిటిసి లంక సదయ్య ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల భాగంలో జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు బసవతల జ్ఞానేంద్ర చారి మండలంలోని మల్యాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారం నిర్వహించారు యువతకు ఆదర్శం యువ నాయకుడు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కి పంపాలని జిల్లా కాంగ్రెస్ యూత్ నాయకులు బసవతల జ్ఞానేంద్ర చారి కోరారు




# బాహుబలి..యానిమేటెడ్ సీరిస్

**ప్రత్యేక వీఇయో సందేశం ఇచ్చిన రాజమౌళి**

హైదరాబాద్,మే11అక్షరం న్యూస్

భారత సినిమా స్థాయిని పెంచిన 'బాహుబలి' తాజాగా యానిమేటెడ్ సిరీస్‌గా ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. మే 17 నుంచి డిస్నీహాట్‌స్టార్ వేదికగా ఇది ప్రసారం కానుంది. ఈ సందర్భంగా రాజమౌళిఇన్‌స్టా వేదికగా ఓ ప్రత్యేక వీడియో విడుదల చేసి అభిమానులకు సందేశమిచ్చారు.'బాహుబలి సిరీస్‌ను ఇంకా కొనసాగించండి

అని ఎన్నోమంది అభిమానులు అడిగారు. వారందరి కోసం 'బాహుబలి: క్రౌన్ ఆఫ్ బ్లడ్'ని రూపొందించడం చాలా సంతోషంగా ఉంది. ది లెజెండ్ ఆఫ్ హనుమాన్‌కు పనిచేసిన గ్రాఫిక్ ఇండియాతో కలిసి దీన్ని రూపొందించాం. 9 ఎపిసోడ్‌లతో ఈ సిరీస్ మీ ముందుకు వస్తోంది. అందరూ చూసి ఎంజాయ్ చేయండి. మీ అందరికీ ఇది నచ్చుతుందని ఆశిస్తున్నా' అని చెప్పారు. ఈ సిరీస్ తెలుగుతో పాటు మరో ఆరు భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఇక ఇటీవల మీడియా సమావేశంలో రాజమౌళి ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ.. 'బాహుబలిని థియేటర్‌లో దాదాపు 10 కోట్ల మంది మాత్రమే చూశారు. మిగతా వాళ్లు టెలివిజన్, ఓటీటీలో చూసి ఉంటారు. ప్రతిఒక్కరూ సినిమాను ఏదో ఒక మాధ్యమం ద్వారా చూస్తారు. అందరూ రెగ్యులర్ సినిమాలు మాత్రమే చూడరు. కేవలం యానిమేషన్ మూవీలను మాత్రమే ఆస్వాదించే వాళ్లూ ఉంటారు. ఆ ఆలోచనతోనే బాహుబలి యానిమేటెడ్ సిరీస్‌ను తీసుకొస్తున్నాం' అని అన్నారు. ప్రస్తుతం రాజమౌళి.. మహేశ్ బాబు ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్. వెండితెరపై సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారు. ఆ పాత్ర కోసం ఆయన సన్నద్ధమవుతున్నారు. మహేశ్‌కు సంబంధించి మొత్తం ఎనిమిది లుక్స్‌ను జక్కన్న టీమ్ రెడీ చేసినట్లు టాక్.








# గబ్బర్ సింగ్ కథపై ఆసక్తి చూపని పవన్

**ఆనాటి స్మృతులు నెమరేసుకున్న నటుడు**


హైదరాబాద్,మే11అక్షరం న్యూస్

టాలీవుడ్‌లో ఓ ట్రెండ్ సెట్ చేసిన చిత్రం 'గబ్బర్ సింగ్' . మండుటెండలో బాక్సాఫీసు వద్ద కురిపించింది వసూళ్ల వర్షం. 'నాక్కొంచెం తిక్కుంది.. కానీ దానికో లెక్కుంది' అంటూ పవన్ కల్యాణ్ మాటల తూటాలు పేలుస్తుంటే ఉప్పొంగిపోయింది అభిమానగణం. ఈ హంగామాకు 12 ఏళ్లు. 2012 మే 11న విడుదలైందీ సినిమా. మరి, ఈ సూపర్‌హిట్ మూవీలో నటించేందుకు పవన్ ముందుగా ఆసక్తి చూపించలేదనే సంగతి మీకు తెలుసా..? పవన్ అప్పట్లో తెర వెనుక విశేషాలు పంచుకున్నారు. 'గబ్బర్ సింగ్' చిత్రాన్ని తప్పని పరిస్థితుల్లో చేయాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. 'దబాంగ్' రీమేక్ నేను చేస్తే బాగుంటుందంటూ ఆ చిత్రం విడుదలైన 2- 3 నెలల తర్వాత నాకు చూపించారు. అది చూశాక ఇలాంటి సినిమాలో నేనెలా నటించాలో నాకు అర్థం కాలేదు. ఈ చిత్ర కథనమంతా సల్మాన్‌ఖాన్ వ్యక్తిత్వానికి తగ్గట్టుగా ఉంటుంది. చాలా సినిమాల్లో చూపించినట్టు ఇందులోనూ తల్లి, కొడుకు కథే కదా.. కొత్తదనం ఏముంది..? అని అనిపించి, నేను చేయలేనన్నా. కానీ, కొన్ని రోజుల తర్వాత తక్కువ బడ్జెట్‌లో త్వరగా పూర్తయ్యే ఓ చిత్రం చేయాలని నిర్ణయించుకున్నా. అదే సమయంలో 'దబాంగ్' గుర్తొచ్చి మరోసారి చూశా. ఆ రీమేక్‌లో నటించేందుకు సిద్ధమయ్యా. ఈ చిత్రంలోని పోలీసు (కథానాయకుడు) పాత్ర ఎలా ఉండాలో నేనే డిసైడ్ చేశా. ఇందులో హీరో తన వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటాడు. కానీ, డ్రెస్సింగ్ స్టైల్, వ్యవహార శైలి చాలా విభిన్నంగా ఉంటాయి. 'గుడుంబా శంకర్'లోని ఓ సన్నివేశంలో నేను చేసిన పోలీసు పాత్రను ఇందుకు స్ఫూర్తిగా తీసుకున్నా' అని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సినిమాలోని నా పాత్ర పేరు వెంకటరత్నం నాయుడు అయినా అందరూ 'గబ్బర్ సింగ్' అంటుంటారు. ఈ పేరు పెట్టడానికి కారణం.. ఒకప్పుడు ఓల్డ్ సిటీలో ఉన్న ఓ పోలీసు అధికారి. అప్పట్లో అందరూ ఆయన్ను గబ్బర్ సింగ్ అని పిలిచేవారు. ఆయన్ను నేను చూశా. కానీ, పరిచయం లేదు. ఆ పేరు నాకు చాలా నచ్చింది. అలా ఈ చిత్రంలోని పోలీసు పాత్ర చూశాక దానికి 'గబ్బర్ సింగ్' పేరైతేనే సరిపోతుందని ఫిక్స్ అయ్యా అని వివరించారు. ఈ చిత్రంలోని ఓ సీన్‌లో పవన్ స్థానంలో దర్శకుడు హరీశ్ శంకర్ కనిపించారనే విషయం చాలామందికి తెలియకపోవచ్చు. ప్రత్యేక గీతం 'కెవ్వుకేక' పూర్తవగానే చెక్ పోస్ట్ చిత్రీకరించిన సీన్ ఒకటుంది. రెప్పపాటు కాలం కనిపించే ఆ షాట్‌లోనే హరీశ్ కనిపిస్తారు. తీక్షణంగా పరిశీలిస్తేనేగానీ అక్కడుంది పవనా, హరీశా? అని గుర్తించలేం. అంతగా మాయచేశారు. సినిమా విజయంలో సంగీతం ప్రధాన పాత్ర పోషిస్తుందనడానికి 'గబ్బర్ సింగ్' చక్కని ఉదాహరణ. దేవిశ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్ ఇప్పటికీ మ్యాజిక్ చేస్తూనే ఉంటుంది. అప్పటికి వరుస పరాజయాల్లో ఉన్న శ్రుతి హాసన్‌ను హీరోయిన్‌గా ఓకే చేసి, పవన్ ఆమె కెరీర్‌ని టర్న్ చేశారు. ఈ సినిమా కంటే ముందు పవన్‌కు హరీశ్ ఓ స్టోరీ చెప్పారు. దానికి 'రొమాంటిక్ రిషి' అనే పేరు అనుకున్నారు. అదే రవితేజ హీరోగా వచ్చిన 'మిరపకాయ్'. రూ. 30 కోట్ల బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ చిత్రం 306 కేంద్రాల్లో 50 రోజులకుపైగా, 65 కేంద్రాల్లో 100 రోజులకుపైగా ప్రదర్శితమై, రికార్డు నెలకొల్పింది.



# అంతా ఓటేయడానికి వెళ్లారా


**ఎవరు గెలిస్తే నాకేంటి అంటున్న నాగ్ అశ్విన్**



హైదరాబాద్,మే11అక్షరం న్యూస్

ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బ్జడెట్ చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్టులు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. 'కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది. భారీ బడ్జెట్‌తో సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. ఇందులో పలు భాషలకు చెందిన అగ్ర నటీనటులు భాగం కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రభాస్‌కు జోడిగా దీపికా పదుకొణె నటిస్తుండగా.. దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని కాన్సెప్ట్ గురించి దర్శకుడు ఒక సందర్భంలో మాట్లాడుతూ..'మహాభారతంతో మొదలై.. క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథ ఇది. మొత్తం ఆరు వేల ఏళ్ల వ్యవధిలో ఈ కథ విస్తరించి ఉంటుంది. గతం, భవిష్యత్తుతో ముడిపడిన కథ కాబట్టి అందుకు తగ్గట్టుగా ఆయా ప్రపంచాల్ని సృష్టించడానికి ప్రయత్నించాం' అన్నారు.

# నెట్‌ఫ్లిక్స్‌తో రామ్ వెబ్ సీరిస్






హైదరాబాద్,మే11అక్షరం న్యూస్

కథానాయకుడు రామ్ త్వరలో 'డబుల్ ఇస్మార్ట్'తో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. కానీ, దీని తర్వాత ఆయన చేయనున్న చిత్రమేదన్నది ఇంకా స్పష్టత ఇవ్వలేదు. అయితే ఇప్పుడాయన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఓ ఆసక్తికర విషయం బయటకొచ్చింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్.. రామ్‌తో ఓ వెబ్‌సిరీస్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు చివరి దశలో ఉన్నాయని తెలిసింది. ఈ పనులన్నీ ఓ కొలిక్కి వచ్చాక దీన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఇది వచ్చే ఏడాది సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. ఈలోపు రామ్ తన తదుపరి కొత్త సినిమాని పట్టాలెక్కించనున్నారు. ఈ కొత్త కబురుని ఈనెల 15న తన పుట్టినరోజు సందర్భంగా వినిపించనున్నట్లు తెలిసింది.

# పూజ సరికొత్త ప్రయాణానికి సిద్ధం

హైదరాబాద్,మే11అక్షరం న్యూస్

దక్షిణాదితోపాటు.. ఇటు బాలీవుడ్‌లోనూ ఇప్పటికే తానెంటో నిరూపించుకుంది కథానాయిక పూజా హెగ్డే. గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' చిత్రంతోనే సరిపెట్టుకున్న ఈ భామ.. ఇప్పుడు ఆ లోటును తీర్చడానికి వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది. ఆమె, అహాన్ శెట్టి జంటగా నటిస్తున్న చిత్రం 'సంకీ'. అద్నాన్ షేక్, యాసిర్ ఝూ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. 'ఈ సినిమాతో పూజా హెగ్డే సరికొత్త ప్రయాణం ఆరంభం కానుంది. జూన్‌లో ఈ సినిమా షూటింగ్‌ను మొదలుపెట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ



సినిమాకు కీలకమైన యాక్షన్ సన్నివేశాలని చిత్రీకరించనున్నారు. దీని కోసం ముంబయిలో భారీ బ్జడెట్‌తో సెట్‌ను సిద్ధం చేసింది చిత్రబృందం. ఇందులో అహాన్, పూజ మధ్య కెమిస్ట్రీ సినిమాకే ప్రధాన ఆకర్షణగా ఉండబోతుంద'ని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రేమకథా నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల కానుంది.

## గంగిపల్లిలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**- బిఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలే వినోద్ ను గెలిపిస్తాయి**
**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మూల కరుణాకర్ గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 11 (అక్షరం న్యూస్):** మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామంలో శనివారం గడపగడపకు ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మూల కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళ నాయకులతో కలిసి ప్రజల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలును అందజేశారు.ప్రభుత్వ ఉన్నా లేకున్నా కార్యకర్తలకు ప్రజలకు మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటారని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి కూటమిని ఓడించండి

**- ఇండియా కూటమిని గెలిపించండిలి**
**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ పిలుపు?**




**జ్యోతి నగర్ మే 11 పెద్దపల్లి జిల్లా అక్ష రం న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా . శనివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ" కేంద్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ పిటిఎస్ కంజరవెన్సి కార్మికుల వద్ద ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు చిలుక శంకర్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బి బుచ్చన్న లు మాట్లాడుతూ.. పెద్దపల్లి 18వ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మతోన్మాద పాపిష్టు పాలనను అంతమొందించాలంటే ఇండియా కూటమి అభ్యర్థి కి ఓటు వేసి గెలుపించాలని పిలుపు నిచ్చారు. గత 10 సంవత్సరాలలో పేదవారికి సహాయం చేస్తాని చెప్పిన నరేంద్ర మోడీ అత్యంత ధనబలం ఉన్న అంబానీ, అదానీ,ఏ లాంటి కార్పొరేట్ సంస్థలకు యావత్ దేశం సంపదను అప్పచెప్పి వారి ఆస్తులు ఆకాశాన్ని అంటేలా సహాయం చేస్తున్నాడని దుయ్యబట్టారు మోడి మూడవసారి అదికారంలోకి రావాలని గుడులు, రామరాజ్యం అని మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ ప్రజల్లో అల్లకల్లోలం స్రుష్టిస్తున్నాడని లి13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పాపిష్ట ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాద ఎన్డీఏ కూటమిని ప్రజా వ్యతిరేక బలో అభ్యర్థి ని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఎన్టీపీసీ టౌన్ కమిటీ నాయకులు పెర్క వెంకటస్వామి, డి నర్సయ్య, దండు రమేష్, ఆర్ రాయమల్లు, దురిశెట్టి సత్యం మొండయ్య, దర్మాజి నర్సయ్య, అలివేలు, బి సరోజన, తాంద్ర లక్ష్మి. లతో పాటు పాల్గొన్నారు

## గడ్డం వంశీని అత్యధిక మెజారిటీ తో గెలిపించండి

**- మాజీ ఎంపిపి కోలేటి మారుతి**



**పెద్దపల్లి/ కమాన్పూర్/ మే11/ అక్షరం న్యూస్:** పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కమాన్ పూర్ మాజీ ఎంపిపి కోలేటి మారుతి కోరారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువకుడైనటువంటి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. జూలపల్లి సర్పంచ్ బొల్లపెల్లి శంకర్ గౌడ్, ఇరుగురాల మహేందర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ఆకార్షితులవ్వుతూ కాంగ్రెస్ పార్టీలో చాలా మంది బీఆర్ఎస్ తో పాటు ఇతర పార్టీల నుండి చేరుతున్నారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఆడెపు రమేష్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, పిల్లి చంద్రశేఖర్, సయ్యద్ ఇక్బల్, గడ్డం బాపు గౌడ్, గడ్డం మధునయ్య గౌడ్, జంగిలి కుమార్, దాసరి గట్టయ్య పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే11/ అక్షరం న్యూస్: పెద్దపల్లి ఎంపీగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, కార్మిక పక్షపాతి, స్థానికుడైన కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత 6 గ్యారంటీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు కావస్తున్నా అమలు చేయడం లేదన్నారు. మహిళలకు 2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతులకు క్వింటాల్కు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, మహిళలు కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్నారని, ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అద్యక్షులు బొమ్మగాని అనిల్, మహిళా అధ్యక్షరాలు పొన్నం రాజేశ్వరి, మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, మాజీ సర్పంచులు నీలం సరిత శ్రీనివాస్, తాటికొండ శంకర్, కొండ వెంకటేశ్ ఆకులు గట్టయ్య, మాజీ వైస్ ఎంపిపి కొట్టే భూమయ్య, నాయకులు రాచకొండ రవి, తోట వీరయ్య, ఆకుల బాపు, నీలం శ్రీనివాస్, చిప్పకుర్తి శ్రీనివాస్, గసిగంటి అజయ్, గాడిసెల అంగస్వామి, సుధాకర్, శ్రీను, రాదారపు లింగయ్య, పవన్, చందయ్య పాల్గొన్నారు.

## సొంతగుటికి యువజన నాయకుడు మల్లేష్ గౌడ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్:** కల్వచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ యువజన అధ్యక్షుడు గొట్టేముక్కల మల్లేష్ గౌడ్ శనివారం కలవచర్ల ఎంపిటిసి కొట్టే సందీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా మంథని లో మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎంతో చురుగ్గా పనిచేసి కొన్ని అనివార్య కారణాల వల్ల బి ఆర్ ఎస్ లోకి వెళ్లి ఈరోజు తిరిగి సొంత గూటికి చేరుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఇందుకు సహకరించిన మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొలిపాక సారయ్య, సీనియర్ నాయకులు వీరబోయిన రాజమౌళి అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూమిని ఆక్రమిస్తున్న కబ్జాదారులు

**- తమ భూమిని ఆక్రమిస్తున్నారని ఆవేదన చెందుతున్న కుటుంబ సభ్యులు...**
**- మాకు న్యాయం జరిపించండి అంటూ ప్రెస్ మీట్**



**ఆల్వాల్, అక్షరంన్యూస్ :** తండ్రి నుండి తమకు వచ్చిన భూమిని కొందరు బెదిరింపులకు గురి చేస్తూ కబ్జాదారులు ఆక్రమిస్తున్నారని, సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధితుడు వారాల జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం అల్వాల్ సర్కిల్ లోని పాకాల కుంటలో గల వారి స్వంత భూమిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ మండల పరిధిలోని పాకాల కుంట, పంచశీల కాలని సమీపంలోని (అల్వాల్ హిల్స్ లో) గల సర్వే నంబర్ 566, 567, 568, 569, 570, 571,లో గల భూమి 20 ఎకరాలలో ఆక్రమణకు గురికాగా మిగిలిన 10 ఎకరాలలో ఉన్న స్థలంలో రాత్రికి రాత్రి ప్రహరీ గోడ గేటు నిర్మాణం చేపడుతున్నారని, ఇట్టి స్థలంలో ఉన్న కుంటలో మట్టి పోసి నింపేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై సంబంధిత మున్సిపల్ అధికారులకు, పోలీసు ఉన్నత అధికారులకు, ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తండ్రి నారాయణస్వామి కి ఎనిమిది మంది సంతానం ఉన్నామని, తమ తండ్రి ద్వారా సదరు భూమి తమకు వచ్చిందని, భూమికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని, అదేవిధంగా తమకు ప్రభుత్వ చట్టము 38 ఈ ద్వారా ఆకుపెన్సి రైట్ సర్టిఫికెట్ 2018 సంవత్సరంలోనే వచ్చిందని, అట్టి భూమి ఎవరికి రిజిస్ట్రేషన్ కానీ, బదిలీ కానీ చెల్లదని తెలిపారు. ఇట్టి భూమిపై సంబంధిత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, మండల కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్ లో, ఏసీపి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. ఈ భూమి కోర్టులో కేసు ఉన్నందున ఎవరు కానీ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కబ్జాదారులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణాన్ని రాత్రికి రాత్రి ఏర్పాటు చేస్తూ. భూమిలో ఉన్న నీటి కుంట ను జెసిబి టిప్పర్ల ద్వారా మట్టితో నింపుతున్నారని ఆందోళన చెంది మీడియా ద్వారా పేర్కొనడం జరుగుతుందని తెలిపారు. భూ కబ్జాదారులు ఇట్టి స్థలంలోకి వస్తే తమని చంపేస్తామని బెదిరిస్తున్నారని, తమకు ప్రాణ హాని ఉందని, సంబంధిత అధికారులు, పోలీసులు తమకు రక్షణ కల్పించి, తమ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలని కోరుతున్నారు.

# విద్యార్థుల ఉత్సాహానికి ప్రతీక..

### "టెక్ టాంగో ధీ స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్"




**పెద్దపల్లి రూరల్ మే 11 అక్షరం న్యూస్:** లమధర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో " టెక్ టాంగో ధీ స్పిరిట్ ఆఫ్ ఇంజనీరింగ్" ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ నవత గారు జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబర్చి వివిధ ఎం ఎన్ సి కంపెనీలో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా లో మొట్ట మొదటి సారిగానూతన కోర్సు లు ప్రవేశ పెట్టి మరూముళ్ళ ప్రాంతా విద్యార్థుల కొరకు కళాశాల యాజమాన్యం చాలా కృషి చేసింది అని దీనివలన విద్యార్థులు వివిధ నైపుణ్యాలు కలిగి ఉన్నత స్థాయిలో ఉండడం అభినందనీయం అని పెరుకొన్నరు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ భవిష్యతులో అవకాశ లకు తగట్టు గా నైపుణ్యం పెపొందిచుకోవలని, జీవితంలో స్థిరపడా లంటే ఒకే లక్ష్యం తో ముందుకు వెళ్లాలి అని, తల్లీ తండ్రులను గౌరవిస్తూ ఉపాధ్యాయల యొక్క సూచనలు పాటించాలని పెరుకొన్నారు మరియు మా అధ్యాపక బృందం అత్యంత నాణ్యమైన విద్యను అందించడం తో పాటు నుతంగా ఎదురయ్యే సవాలను మా విద్యార్థులకు ఎప్పటికీ అప్పుడు ఎదురుకొనే విధంగా అత్యంత అదునతాన టెక్నాలజీ యొక్క మెలుకువలను బోధిస్తునారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి బుర్ల శ్రీనివాస్, ఏఓ పవన్ , మరియు సిఎస్సి డిపార్ట్మెంట్ రమేష్, పద్మ, వంశీ, షబానా బేగం, శ్రీధర్, శశికాంత్, సవిత, రేణుక, కిశోర్, హిమబిందు, స్వాతి, రాకేష్, నవ్య, ఫాతిమా, బూమ్లింగం, తిరుమల, చంద్రమౌళి,భువన మరియు వివిధ విభాగ అధిపతులు తదితరులు

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- ఎన్నికల పరిశీలకులతో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది, మైక్రో పరిశీలకులు ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -11 అక్షరం న్యూస్:** జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావిష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.


లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లో 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లో 290 పోలింగ్ కేంద్రాలకు 339 పోలింగ్ బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు .

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక సమస్యాత్మక లోకేషన్ కు ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 47 సమస్యాత్మక లోకేషన్ లకు 57 మంది మైక్రో అబ్జర్వర్లను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 16 సమస్యాత్మక లోకేషన్ లకు 20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని అన్నారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్లైన్లో ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్త ఆధ్వర్యంలో కేటాయించారు.

ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డి.ఈ.ఓ. మాధవి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి. సిబ్బంది అజీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యం





**: రామగుండం పోలీస్ కమీషనర్ ఎమ్. శ్రీనివాస్ ఐపిఎస్.,**

**పెద్దపల్లి ప్రతినిధి మే 11 అక్షరం న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ప్రధాని లక్ష్యంగా పోలీస్ శాఖ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు.

రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) గారు పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి ఈవీఎం లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పెద్దపల్లి పట్టణం రంగం పల్లి లోని పద్మ గార్డెన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. ,పోలింగ్ భూత్ లవ్వాడ ,ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సీపీ గారు సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి ఈవీఎం లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈవీఎం లను వదిలి వెళ్లరాదన్నారు.పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ సమావేశంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇపిసెట్ ప్రవేశ పరీక్షలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :** గత ఐదు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (ఇఎపిసెట్) ప్రవేశ పరీక్ష శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం 95 మంది విద్యార్థులకు గాను 94 మంది హజరైనారు. మూడు రోజుల పాటు జరిగిన ఇంజనీరింగ్ విభాగంలో 540 మందికి గాను 89 శాతంతో 483 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసినట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్రెడ్డి తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 285 మందికి గాను 98 శాతంతో 275 మంది విద్యార్థులు పరీక్షకు హజరైనారు. ఐదు రోజుల పాటు రామగిరి పోలీసులు బండోబస్తు నిర్వహించడంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు.

## మండుటెండలలో గడ్డం వంశీకృష్ణ గెలుపే ధ్యేయంగా ప్రచారం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రామయ్య పల్లి గ్రామం లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు రామయ్య పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం మధ్యాహనం, మండుటెండలలో గ్రామంలో గడప గడప ప్రచారం నిర్వహించారు.మే 13 నా జరిగే ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణని చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయమల్లు, మాజీ వార్డ్ సభ్యులు దేవునూరి తరుణ్, ఎంజాల శైలజ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుని రాజేష్, కుమార్, అరెల్లి మహేందర్, ఎంజాల కుమార్,బావు కత్తెరసాల, రామచందర్, వంకాయ సతీష్, రామయ్య పల్లె గ్రామం కాంగ్రెస్ పార్టీ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డం వంశీని అధిక మెజార్టీతో గెలిపించండి



**గుండేటి ఐలయ్య యాదవ్ ఓదెల/ పెద్దపల్లి మే 11(అక్షరం న్యూస్):** సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుపై ఈవీఎం మిషన్లోలోని క్రమ సంఖ్య మూడో నెంబర్ పై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ కోరారు శనివారం ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని , దేశ భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారుహస్తం మన నేస్తం అని దేశ భవిష్యత్తు కోసం ఐదు న్యాయాల సంక్షేమం అందిస్తానంటున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని అన్నారుదేశంలో కాంగ్రెస్ వేవ్ నడుస్తుందని రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని , పెద్దపెల్లిలో గడ్డం వంశీ కృష్ణ రెండో లక్షల భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి వాడవాడలా తిరుగుతూ గడ్డం వంశి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారురాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , చింతకుంట విజయ విజయరామన రావు నాయకత్వంలో ఎ గ్రామానికి వెళ్లిన ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని అన్నారు తప్పకుండా ఈసారి తమ ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి వేస్తామని ప్రజలు చెప్తున్నారు అని తెలిపారు కాక కేంద్ర మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి ఎంతో సేవ చేశారని వారి మనవడు వంశీ కృష్ణ కూడా ఈ ప్రాంత ప్రజల కోసం యువత కోసం ఈ ప్రాంత అభ్యర్థి కోసం కృషి చేస్తాడని గడ్డం వంశీని నమ్మి ఆశీర్వదించి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, మద్దల గట్టు యాదవ్, గాజుల శివశంకర్, కందుల అశోక్ , జంగం కొమురయ్య, పల్లపు కొమురయ్య , సమా రాజేందర్, తిరుపతి రెడ్డి, ఓదెల రాజయ్య, పేరం కొమురయ్య, పేరం ఓదెలు, జంగా శ్రీనివాస్ బేరం శ్రీనివాస్ , అసరి ఎర్రయ్య , రవి తదితరులు పాల్గొన్నారు...

## ఎన్.టి.పీ.సిలో కదం తొక్కిన కాషాయ కార్యకర్తలు..



**జ్యోతి నగర్ మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా శనివారం ఎన్.టి.పీ.సి మండల బిజేపి అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ ఆద్వర్యంలో భరత్ నగర్ బోర్డ్ దగ్గరి నుండి ఎఫ్.సి.ఐ వరకు బారీ ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజేపి రామ గుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి హజరై కార్యక్రమంలో పాల్గోన్నారు..ఈ కార్య క్రమంలో బిజేపి సీనియర్ నాయకులు గాండ్ల దర్మపురి,తోట కుమార స్వామి,గాండ్ల స్వరూప, చిరం జీవి ,పైతరి రాజు,మహెందర్,సత్యనారాయణ,కిషన్ రావ్,జూల విజయ్ తదితరులు పాల్గోన్నారు..

## ముక్కిస గణపతి రెడ్డి అంతక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి మే 11(అక్షరం న్యూస్):** శనివారం ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముక్కిస గణపతి రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గొల్లపల్లి గ్రామానికి వచ్చి మృతుడు గణపతి రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం అంతక్రియలో పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి మిత్రుని కోల్పోవడం చాలా విచారకరమని వారి కుటుంబ సభ్యులకు తీరని లోటు జరిగిందని తప్పకుండా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తప్పకుండా సహాయ సహకారాలు అందించి వారికి చేయూత నిస్తానని అన్నారు మరి ఎలాంటి అధైర్య పడద్దని అండగా ఉన్నామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ప్రేమ్ సాగర్ రెడ్డి సింగల్ విండో చైర్మెన్ ఆళ్ల సుమన్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు



# ముస్లీం రిజర్వేషన్లపై బాజాపా తీరు మార్చుకోవాలి..

**- బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింల రిజర్వేషన్లు ఎలా అమలు అవుతున్నాయి...?? ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ముస్లింలపైనే భాజపా కక్ష కట్టడం సరికాదు...?**

**- అన్నా, తమ్ముళ్లుగా కలసి ఉన్న హిందూ, ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం మానుకోవాలి....**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.11/ అక్షరం న్యూస్ :** ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ముస్లింలపై భారతీయ జనతా పార్టీ కక్ష కట్టే దోరణిని మానుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ సంఘం జిల్లా అద్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో హితవు పలికారు. గత కొన్ని ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలలో పాగా వేయాలని భారతీయ జనతా పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందని, కానీ వారి కలలు, కలలుగానే మిగిలిపోతున్నాయని ఎద్దేవా చేశారు. హిందూ, ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి మెలుగుతున్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టి తమ ఉనికిని చాటుకోవాలని భాజపా అధినాయకత్వం ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని, వారి ఆటలను రెండు తెలుగు రాష్ట్రాలలోని హిందూ, ముస్లింల ప్రజలు ఈ ఎన్నికలలో గుణపాఠం చెప్తారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసి విద్వేషాలతో రెచ్చగొట్టినా, తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు భాజపాకు పట్టం కట్టరన్నారు. 2019లో మోదీ ప్రభుత్వం అగ్రవర్ణాలలోని పేదల కోసం ఈ డబ్ల్యు ఎస్ పేరుతో అమలుపరిచిన రిజర్వేషనలలో ముస్లింలకు కూడా అవకాశం ఉండగా, మరి ఆనాడే ముస్లింలు ఈడబ్ల్యూయస్ కు అర్హులు కాదని జీవోలో ఎందుకు పేర్కొనలేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, ఉత్తరప్రదేశ్,మద్య ప్రదేశ్ ,అస్సాం తదితర రాష్ట్రాలలో ముస్లీంలకు ఓ.బి.సి రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్రంలో తాజాగా కేంద్రం 36 పేద ముస్లిం కులాలకు ఓబీసీ రిజర్వేషన్లు కల్పించిందని, మరి తెలుగు రాష్ట్రాల్లోని ముస్లింల రిజర్వేషన్ పట్ల ఎందుకు కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. గత పది ఏండ్లుగా అధికారంలో ఉన్న భాజాపా ప్రభుత్వానికి గుర్తుకురాని రిజర్వేషన్ల రద్దు ఈ ఎన్నికలలోనే ఎందుకు గుర్తుకు వస్తుందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బిసి లకు అమలవుతున్న రిజర్వేషన్లు తగ్గించి ముస్లీంలకు పంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని నిందలు వేయటం ప్రధానమంత్రికి తగదన్నారు.2007 లో దివంగత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖరరెడ్డి ప్రత్యేకంగా ముస్లీంలలోని ఆర్థికంగా వెనుకబడిన 14 ముస్లీం ఉపకులాలకు రిజర్వేషన్ కల్పించటం జరిగిందని అటువంటి పార్టీపై నిందలు వేయటం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా బాజాపా ప్రభుత్వం కేవలం స్వార్ధ రాజకీయాల కోసం తెలంగాణ ,ఆంద్రా రాష్ట్రాలలో ని ముస్లింలపై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి పథకాలు





**- అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు**

**-ఎన్నికల కోడ్ ముగియగానే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తాం**

**-గడ్డం వంశీకృష్ణ ని పెద్దపెల్లి పార్లమెంటు ఎంపి గా భారీ మెజారిటీతో గెలిపించాలి**

**-జన జాతరను తలపించిన మంథని కార్నర్ మీటింగ్**

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామని రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడారు బి.ఆర్.ఎస్,బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రాహుల్ గాంధీ ఇచ్చిన పాంచ్ న్యాయలను అమలు చేసి తీరుతామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీకృష్ణ నీ గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు.ఎన్నికల కోడ్ ముగియగానే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని తెలిపారు.
అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి పథకాలు అందుతాయన్నారు. బిజెపి గెలిచి రాజ్యం కాని మారిస్తే దేశం నీ అంత పనులకు వెళుతుందని వ్యాఖ్యానించారు. దేశంలో మోడీ రాష్ట్రంలో కేసీఆర్ ఒకటే అనే టిఆర్ఎస్ ఓట్ వేస్తే బిజెపి ఓటేస్తే అని పేర్కొన్నారు. చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంథని పలు వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం

**- పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ దృశ్యా జిల్లాలో 144 సెక్షన్ అమలు**

**- ఓటర్లను ప్రలోబాలకు గురిచేస్తే సీ-విజిల్ యాప్ ద్వారా గానీ, డయల్ 100కి ఫోన్ చేసి తెలపండి**

**- ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.11/ అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 11.05.2024 సాయంత్రం 4:00 గంటల నుండి 14.05.2024 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవరూ కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమిగూడరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రం నుండి 100 మీటర్ల హద్దును దాటి ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని సూచించారు. కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే అట్టి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సీ-విజిల్ యాప్ ద్వారా గానీ, డయల్ 100కి ఫోన్ చేసి గానీ దగ్గరలోని పోలీసు అధికారులకు గానీ సమాచారం అందించాలని ప్రజలను కోరారు. మన జిల్లాలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉంటుందని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం 12 అంతరాష్ట్ర మరియు 04 అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అక్రమంగా నగదు మద్యం మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో మొత్తం 971 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో 146 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. చెక్ పోస్టుల ద్వారా మరియు జిల్లా పోలీసులు చేపట్టిన వివిధ తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు రూ. 1,33,18,381/-ల రూపాయల నగదును, రూ.17,75,728/- ల విలువ గల 2696 లీటర్ల మద్యాన్ని, రూ.2,06,85,300/-విలువ గల 828 కేజిల గంజాయిని,11,74,500/- రూపాయల విలువ చేసే బంగారు, వెండి వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి మొత్తం రూ.3,69,53,909/- (మూడు కోట్ల అరవై తొమ్మిది లక్షల యాభై మూడు వేలు) లను స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 660 కేసుల్లో 1082 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు వారిలో ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో భద్రతా బలగాల చేత ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఓటు హక్కుపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల అధికారులతో సమన్వయం పాటిస్తూ సరిహద్దుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేయడం జరిగిందని వివరించారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యం

**- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**



**జ్యోతి నగర్ మే11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., (ఐజి) పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ సందర్భంగా ఈవీఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద మరియు తిరిగి ఈవీఎం లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పెద్దపల్లి పట్టణం రంగం పల్లి లోని పద్మ గార్డెన్ హాలు నందు ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు. ,పోలింగ్ భూత్ల వద్ద,ఇతర డ్యూటీ లు , రూట్ మొబైల్స్ ఇంచార్జి అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంమైన వాతావరణంలో ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని సీపీ గారు సూచించారు. ఎన్నికల నిర్వహణ పట్ల, చేయవలసిన విధుల పట్ల, మొబైల్ పార్టీల నందు, పోలింగ్ సమయం పట్ల వివిధ అంశాలతో కూడిన పూర్తి అవగాహనను సిబ్బందికి అందించడం జరిగింది. ఎన్నికల విధులలో సిబ్బంది ఎవ్వరూ కూడా అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగడానికి ఆస్కారం ఉన్న వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు డి ఆర్ సి సెంటర్ నుండి ఈవీఎం లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సి సెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితుల్లోనూ ఈవీఎం లను వదిలి వెళ్లరాదన్నారు.పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రజలకు 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా, ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ సమావేశంలో పెద్దపెల్లి డిసిపి చేతన ఐపిఎస్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609